RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :214 బుధవారం , నవంబర్ 26, 2025, పేజీలు -20 వెల :5/-

## మోగిన స్థానిక ఎన్నికల నగారా



మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
డిసెంబర్ 11, 14, 17
తేదీల్లో పోలింగ్
అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
రాష్ట్ర ఎన్నికల కమిషనర్
రాణి కుముదిని వెల్లడి 2



తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ



- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, -2లో

## రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా

### పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు

### పలుచోట్ల తప్పుల తడకగా సాగిందంటూ నిరసనలు




తెలంగాణ పత్రిక ప్రతినిధి : పంచాయితీ ఎన్నికలుకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు -మిగతా2లో



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. -మిగతా2లో

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య



రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామ భక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి 2లో

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్



ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి
ప్రతి విద్యార్థి దీనిని తిప్పి కొట్టేలా సాగాలి
విద్యార్థి విభాగం నాయకులతో కెటిఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.తన నివాసంలో విద్యార్థి విభాగం నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశంచేశారు. -2లో

## జిహెచ్ఎంసి సమావేశంలో గందరగోళం

- వందేమాతరం గీతానికి అవమానం
- సీట్లలోంచి లేవని..ఎంఐఎం సభ్యులు
- బిజెపి అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు.దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. -మిగతా2లో

## చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి -మిగతా12లో



## శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు అగ్నిప్రమాదం

### అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : శాలిబండ గోమతి ఎలక్ట్రానిక్స్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై మొగల్‌పురా పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ సంచలన విషయాలు బయటపెట్టారు.రాత్రి 10:30 గంటలకు ఏదో పెద్ద బ్లాస్ట్ అయినట్టుగా ఒక్కసారిగా శబ్దం వినిపించిందని.. శబ్దం రావడంతో తన కారు షెడ్ కొట్టిందని తెలిపారు. కారుకు సంబంధించిన గ్లాస్ మొత్తం కూడా ధ్వంసం అయిపోయిందన్నారు. -మిగతా2లో

## జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో గలాభా

- కౌన్సిలర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్
- ఏకవచన సంబోధన ఏంటంటూ ప్రశ్న

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో అంశాలపై చర్చ కంటే.. నేతల మధ్య వాగ్వాదమే ఎక్కువగా జరుగుతుంటుంది. ఈ విషయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంత మంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నా రంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన ఆమె..కొంతమంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో హుందాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు -12లో

## రెండు గాజా డాక్యుమెంటరీలకు ఎమ్మీ అవార్డ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అంతర్జాతీయ ఎమ్మీ అవార్డ్స్ ప్రపంచవ్యాప్తంగా టెలివిజన్ కార్యాక్రమాల్ని సత్కరిస్తుంది. 2025 ఎమ్మీ అవార్డ్స్‌ను రెండు గాజా డాక్యుమెంటరీలు గెలుచుకున్నాయి. 53వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డ్ వేడక కార్యక్రమం న్యూయార్క్ నగరంలో సోమవారం జరిగింది. -మిగతా2లో




## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో 12లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## మోగిన స్థానిక ఎన్నికల నగారా

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

-మొదటి పేజీ **తరువాయి:** సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

## జిహెచ్ఎంసి సమావేశంలో గందరగోళం

-మొదటి పేజీ **తరువాయి:** సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు అగ్నిప్రమాదం

-మొదటి పేజీ **తరువాయి:** కార్‌లో తాను ఒక్కడినే ఉన్నానని.. కార్ ముందు అద్దాలను పగలగొట్టి బయటపడినట్లు తెలిపారు. కారు నుంచి బయటకు వచ్చిన వెంటనే పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. కారులో సీఎన్జీ సిలిండర్ ఏమి పేలలేదని స్పష్టం చేశారు. ఎవరెస్ట్ ఫ్లీట్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ పేరుతో ఉబర్ డ్రైవర్‌గా ఉబర్ నడుపుతున్నట్లు వెల్లడించారు. చార్మినార్ దగ్గర ప్యాసింజర్స్‌ను డ్రాప్ చేశానని... మరో పికప్ శాలిబండ సైడ్ పడిందని అందుకే అక్కడికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో గోమతి ఎలక్ట్రానిక్ షాప్ దగ్గర భారీ శబ్దం వచ్చిందని.. ఎలా వచ్చిందో తెలియదని.. వెంటనే తన కారు కూడా బోల్తా పడిందని డ్రైవర్ మణికంఠ పేర్కొన్నారు. అయితే.. ప్రమాదంపై డ్రైవర్ కొత్త అంశం చెప్పడంతో షాప్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం చోటు చేసుకుందా అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అసలు ప్రమాదంపై ఎలాంటి క్లారిటీ లేని పరిస్థితి. దీంతో అన్ని కోణాల్లోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## రెండు గాజా డాక్యుమెంటరీలకు ఎమ్మీ అవార్డ్స్

-మొదటి పేజీ **తరువాయి:** గాజా వివాదంపై తీసిన రెండు డాక్యుమెంటరీలు ఈ ఎమ్మీ అవార్డుల్ని సొంతం చేసుకున్నాయి. ఈ వేడుకకు కెల్లీ రిపా, మార్క్ కాన్సులోస్ హోస్ట్‌గా వ్యవహరించారు. అంతర్జాతీయ టెలివిజన్ కార్యాక్రమాల్లో అత్యుత్తమమైన వాటికి అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (ఐఎటిఎఎస్) వార్షిక అవార్డులు అందిస్తుంది. ఉత్తమ టివి సినిమాలు, షోలు వంటి 16 విభాగాలలో ఈ అవార్డుల్ని అందించడం జరుగుతుంది. యుకె, స్పెయిన్, జర్మనీ ఇతర దేశాలకు చెందిన వారు ఈ అవార్డులు దక్కించుకున్నారు. భారతీయ చిత్రం అమర్‌సింగ్ చమ్కిలా రెండు విభాగాలలో నామినేట్ అయింది. కానీ అవార్డు దక్కించుకోలేకపోయింది. అయితే ఈ చిత్రంలో నటించిన దిల్జిత్ దోసంజ్‌కి ఉత్తమ ప్రదర్శన అవార్డు దక్కింది.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

-మొదటి పేజీ **తరువాయి:** పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంప్లోయీలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా

-మొదటి పేజీ **తరువాయి:** కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు. కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో-46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుం టోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించా లని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్ ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ ప్రక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రొటేషన్ క్రమం వల్ల ఎక్కువగా బీసీలకు అన్యాయం జరిగిందనే విమర్శలున్నాయి.

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

-మొదటి పేజీ **తరువాయి:** రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నామని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయా యన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ విద్యా రంగానికి స్వర్ణయుగం తీసుకువచ్చారని, గురుకుల విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ కాలేజీల ఏర్పాటుతో లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని గుర్తు చేశారు. గత పదేళ్లలో విద్యా రంగంలో అద్భుతమైన ప్రగతి జరిగితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను పూర్తిగా నీరుగారుస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. 'గత పదేళ్లలో ఏమీ జరగలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారానికి తెరతీసింది. వారి అబద్దాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల నుంచి పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వేలాది మంది విద్యార్థులను సమీకరించి, ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో కల్తీ ఆహారం మొదలుకొని, విద్యార్థుల ఆత్మహత్యల వరకు అనేక విషాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థి విభాగం చేపట్టిన 'గురుకుల బాట'తో ప్రభుత్వంలో కొంత చలనం వచ్చినప్పటికీ, అది కేవలం కాంగ్రెస్ నాయకుల నటనగానే మిగిలిపోయిందన్నారు. గురుకులాల దుస్థితిపై మరోసారి ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి సోషల్ మీడియా ఖాతా ఉండాలని, సమకాలీన రాజకీయాలపై యువత గట్టిగా స్పందించాలని కేటీఆర్ సూచించారు. 'విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టాలి. ప్రతి అంశంపై సోషల్ మీడియా వేదికగా విద్యార్థి గొంతుక బలంగా వినిపించాలి' అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేవలం స్థానిక సంస్థలకే కాదని, విద్యా, ఉద్యోగ అవకాశాల్లోనూ రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, ఈ అంశంపై యువతను జాగృతం చేయాలన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేదాకా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. తెలంగాణ చరిత్రలో దీక్షా దివస్ నవంబర్ 29 ఒక గొప్ప మహా ఘట్టంగా నిలిచిపోతుందని కేటీఆర్ అన్నారు. డిసెంబర్ 9న దీక్షా దివస్ జరుపుకుంటున్న ఆ రోజే కేసీఆర్ దీక్ష ఫలితంగా తెలంగాణ సాధ్యమైందని అన్నారు. విద్యార్థులు విద్యార్థి అమరవీరుల త్యాగఫలం తెలంగాణ ఉద్యమంలో చాలా గొప్పదన్నారు. దీక్షా దివస్‌ను ఘనంగా అన్ని యూనివర్సిటీలు అన్నీ కాలేజీల్లో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆనాడు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను కేసీఆర్ పాత్రను వివరించాల్సిన అవసరం ఉందని, యువకులకు ఉద్యమ కాలంలో జరిగిన త్యాగాల గురించి తెలియజేయవలసిన అవసరం ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై మనకున్న ప్రేమ ఇతరులకు ఉండదని, రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనదేనని కేటీఆర్ ఉద్ఘాటించారు. ఉద్యమాల నుంచే నిజమైన నాయకులు పుడతారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం చేసేవారినే ప్రజలు నాయకులుగా కోరుకుంటారు. కాంగ్రెస్ అరాచకాలపై పోరాడి, ప్రతి విద్యార్థి ఒక యోధుడిగా ఎదగాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# పత్తి దిగుబడి తక్కువైంది...
# కొనుగోలు పరిమాణాన్ని 9 క్వింటాళ్లకు పెంచండి

-కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పత్తి రైతుల వినతి
-సంజయన్నా...దేవుడిచ్చిన అన్నవు నువ్వు
-మీ సాయం జన్మలో మర్చిపోలేను
-బండి సంజయ్ ను కలిసి క్రుతజతలు తారవ్వ

హుస్నాబాద్ తెలంగాణ ప్రతినిధి.25

పత్తి కొనుగోలు పరిమాణాన్ని 7 నుండి 9 క్వింటాళ్లకు పెంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పత్తి రైతులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈరోజు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చిన బండి సంజయ్ ను పత్తి రైతులు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. వాతావరణ పరిస్థితులు, నీటి సమస్యలు, మార్కెట్ అస్థిరతవల్ల తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కేంద్ర మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు. ఈ తరుణంలో ఎకరాకు 7 క్వింటాళ్లను మాత్రమే పత్తిని కొనుగోలు చేసేలా సీసీఐ నిర్ధారించడంవల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పత్తి రైతుల సంక్షేమం కోసం చొరవ తీసుకుని తక్షణమే సీసీఐ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయంపై సీసీఐ అధికారులు, సంబంధిత శాఖ మంత్రి ద్రుష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. మరోవైపు హుస్నాబాద్ ఆసుపత్రికి వచ్చిన బండి సంజయ్ ను ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పండించిన వడ్లన్నీ కొట్టుకుపోవడంతో కన్నీరు మున్నీరైన రైతు తారవ్వ కలిశారు. తారవ్వకు నష్టం జరిగిందని తెలిసిన వెంటనే బండి సంజయ్ ఆరోజు ఢిల్లీ నుండి తారవ్వకు ఫోన్ చేసి బాధపడొద్దని తక్షణ సాయంగా రూ.50 వేలు పంపిస్తున్నట్లు భరోసా ఇచ్చారు. ఆ మరుసటి రోజే బీజేపీ నేతల ద్వారా తారవ్వకు



రూ.50 వేల సాయం అందించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ను కలిసిన తారవ్వ 'సంజయన్నా...దేవుడిచ్చిన అన్నవు నువ్వు. మీ సాయం జన్మలో మర్చిపోలేను. ఆరోజు పంట నష్టపోయి పుట్టెడు దు:ఖంలో ఉంటే ఫోన్ చేసి భరోసా ఇచ్చినవ్. సాయం చేసినవ్. నువ్వు నిండా నూరేళ్లు సల్లగా ఉండాలి."అని క్రుతజతలు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు తీరని అన్యాయం

-బీసీలతో చర్చించిన తర్వాతనే రిజర్వేషన్లు ప్రకటించాలి
-బీసీలకు అన్యాయం చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుంది
-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక,(నవంబర్, 25)

త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికారులు ఎలాంటి శాస్త్రీయత లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రిజర్వేషన్ల కేటాయింపులు చేశారని, అధికారులు చేసిన తప్పిదం మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల కంటే..ప్రస్తుతం జరగబోయే పంచాయతీ ఎన్నికల్లోనే తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు కేటాయిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల మాట దేవుడెరుగు కానీ..ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండికోడుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీ రిజర్వేషన్లను అతి తక్కువగా కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుందన్నారు. 2019 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18 శాతం నుండి 22 శాతం వరకు రిజర్వేషన్లు అమలైతే..ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో 16 శాతం నుండి 20 శాతం వరకే బీసీ రిజర్వేషన్లను కేటాయించారని, మండలాల వారీగా చూస్తే..ఒక్కో మండలంలో గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు సర్పంచ్ స్థానాలను బీసీ కోటా నుంచి తగ్గించారని మహేందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీ రిజర్వేషన్ల కోటాను తగ్గించి..జనరల్ కోటాను పెంచారని, దీనిని బట్టి చూస్తే బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెట్టాలనే కుట్రకోణం ఇందులో దాగి ఉందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అన్ని వివరాలను సేకరించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు..బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో అతి త్వరలోనే సీఎస్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని, వారు న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.



# రాజ్యాంగ దినోత్సవంఎందుకు జరుపుకుంటారు?

– లెక్చరర్ ఉమశేషారావు వైద్య

కామారెడ్డి ,నవంబర్ 25,(తెలంగాణపత్రికజిల్లాప్రతినిది)

జాతీయ దినోత్సవం అ కూడా అంటారు.రాజ్యాంగ0 రాజ్యాం గ పరిషద్ చే ఆమోదించబడ్డ రోజునవంబర్26,1949సంత్స రం ఇది ఆమోదించబడి0ది. జనవరి 26,1950 లో అమ ల్లోకి వచ్చింది.మోడీ ప్రభుత్వం 19,నవంబర్2015 న గెజిట్ నోటిఫికెషన్ ద్వారా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.11 అక్టోబర్ 2015 ముంబయి లోని బి.ఆర్.అంబేద్కర్ ఒక్క స్మారక విగ్రహానికి శంకుస్థాపన చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రకటన చేసినారు. 2021సంవత్సరం అంబేద్కర్ 131 వ జయంతి,రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి,రాజ్యాంగం ఒక్క ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి,అంబేద్కర్ ఆలో చనలు వ్యాప్తి చేసే ఉద్దేశ్యం తో నవంబర్ ను 26 ఎంచు కున్నారు.జాతీయ న్యాయ దినోత్సవం 2021 నవంబర్ 26 మోదీ ప్రసంగం మరియు లోకసభ స్పీకర్ కూడా కార్య క్రమంలో ప్రసంగించారు. దీనికి నేపథ్యం రాజ్యాంగ పీతమహు డిగా పిలువబడే అంబేద్కర్ 14ఏప్రిల్1891..6డిసెంబర్ 2015 నాటికి అంబేద్కర్ జయంతి 125 వ జయంతి సందర్భం తో పాటు విద్యా ర్థులు, సామాన్య ప్రజలు రాజ్యాంగం విలువ తెలుపలని ఉద్దేశంతో దీన్ని అధికారికంగా ప్రకటించారు అప్పటినుండి న్యాయ



దినోత్సవంగా జరుపు కుంటున్నాం.సంవిధాన్ దివస్, జాతీయ చట్ట దినోత్సవం పేర్ల తోను వేడుకలను నిర్వహి స్తున్నాం. భారత రాజ్యాంగం నవంబర్ 26 అమలు లోకి వచ్చి76సంత్సరాలుఅవుతుంది.ఎన్నో ఆటుపోట్లు ఎదురైన అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం లో సామాన్యులు సైతం రాష్ట్ర పతులు,ప్రధాన మంత్రులు అవ్వడం కాకుండా ప్రజా స్వే చ్ఛ కు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించిన రాజ్యాం గం. అనేక రక్షణలు కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్తద్వారా అంతిమంగా ప్రజలే సార్వభౌములు అనే విధానం ప్రకటించింది.1976 సంత్సరం లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశిక లేదా పీఠిక "భారత దేశ ప్రజలం అయిన మేము భారతదేశాన్ని సర్వసత్తాక లౌకిక ప్రజాస్వా మ్య గణతంత్ర రాజ్యాంగ ఆమోదించుకున్న చట్టాన్ని అంగీకరిస్తున్నాం.సమగ్ర స్వ రూపాన్ని ఈ పీఠిక విశిధి కారిస్తుంది.కులనికో దేవుడు మతానికి ఒక గ్రంధం ఉంటుం దేమో కానీ ప్రజలందరికీ వర్తిం చే



రాజ్యాంగం బాధ్యతగా ప్రతి ఒక్కరు తెలుసు కోవాల్స0దే. పీఠిక లోని అంశాలు బహుళ ప్రచారం లోకి తేవాలి.అది అందరి బాధ్యత.ఒక్కసారి మననం చేసుకోవాలి. అంబే ద్కర్ ఒక వర్గం వాడు కాదు దేశ ప్రజలందరి వాడు ఆయన ఏ లక్ష్యం కోసం ప్రపంచంలో నే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అందించారు. ఆయన ఆశయా లు అమలు జరిగితే చాలు బడుగు బలహీన ,వర్గాలకు న్యాయం జరుగుతుంది. 150 కోట్ల జనాభా లో నేటికి కొందరు కనీస అవసరాలు కూడా తీరని ప్రజలు ఉన్నారు ఉండడ.అవిశేష పరిజ్ఞానం తో రాసిన రాజ్యాంగం మాత్రమే నేటి సమస్యల పరిష్కారానికి మార్గం అరిస్టాటిల్ చెప్పిన మాట ఒక్కటీ గుర్తు చేసుకోక తప్పదు ఉత్తమ ప్రజలు ఉత్తమ రాజ్యం నిర్మిస్తారు.చెడ్డ ప్రజలు చెడ్డ రాజ్యాంగాన్ని నిర్మిస్తారు.రాజ్యాంగం పట్ల అవగాహన బాధ్యతగా తెలు సుకొని వాటి విలువల కు ప్రతి ఒక్కరు బాధ్యత ఉంటేమంచి ఫలితాలుఆశించవచ్చు.ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదివి అవగాహన పెంచుకోవాలి.

# సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి వీఎల్ నర్సింహారెడ్డి మృతి

కామారెడ్డి, నవంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, న్యాయవాది వీఎల్ నరసింహారెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కామారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిరుపేదలు, కార్మిక వర్గం కోసం గత 40 ఏళ్లుగా నిరంతరం పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది. అదేవిధంగా కార్మికుల హక్కుల కోసం, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి చివరి శ్వాస వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిస్వార్థంగా పనిచేశారు. దీంతో కార్మిక లోకం ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోంది. కార్మికుల పక్షాన పోరాడటమే కాకుండా న్యాయవాదిగా ఆయన బడుగు బలహీనవర్గాలకు సేవలందించారు. వివిధ కార్మిక ఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ





వాంకిడి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీలో మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీడిఓ జ్యోత్స్న పాటిల్, సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ జాబోరె పెంటు, గ్రామపంచాయతీ పరిధిలోని దత్తాత్రేయ, గురుదత్త మహిళా సంఘాలకు చీరాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు వడ్డీలేని రుణాలు, సబ్సిడీ పథకాలు, చీరాల పంపిణీ వంటి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, మహిళా సంఘాల విఓలు భాగ్యలక్ష్మి, సంతోష్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.

# మార్చాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ

-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు పెద్దపీట...




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 25

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరల పంపిణీ నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిజామోద్దీన్, అధ్యక్షులు యడ్మ శేషి రెడ్డి, గొడుగు జలాల్,భారతి సుధాకర్ రెడ్డి, దస్తగీర్,దున్న భాస్కర్, తాండ్ర వెంకటయ్య,పోలే రవి జంగయ్య గౌడ్, కుర్మయ్య,మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

# ములుగు అడిషనల్ ఎస్పీ బొంగోని సదానందం గౌడ్ సతీమణి మృతి

-పార్థివ దేహానికి పూలమాల వేస్తున్న వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 25)



ములుగు అడిషనల్ ఎస్పీ బొంగోని సదానందం గౌడ్ సతీమణి వెంకటలక్ష్మి మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా తన సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హన్మకొండలోని ఓల్డ్ ఆర్టీవో కార్యాలయం దగ్గరలో ఉన్న వారి స్వగృహం వద్దకు వెళ్లి మృతి చెందిన వెంకటలక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ సదానందం గౌడ్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు తడక సుమన్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, దూళిశెట్టి చందు తదితరులు పాల్గొన్నారు.

## పాత దామరాజు పల్లి లో ఇందిరమ్మ చీరల పంపిణీ

మల్లాపూర్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక




మల్లాపూర్ మండలంలోని పాత దామరాజు పల్లి లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజారెడ్డి గ్రామ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరు చిన్న రాజారెడ్డి రోడ్ల రాజారెడ్డి ఆడెపు వెంకటేష్ ఇప్పపెల్లి గణేష్ గోపిడి నరేష్ కొత్తూరి రాజేందర్ ఎగ్యారపు నరేష్ కొత్తూరు నారాయణ పంచాయతీ కార్యదర్శి రమేష్ వివో సుజాత గ్రామ మహిళలు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది

# ముున్నూరు కాపు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా లలిత

కామారెడ్డి , నవంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కామారెడ్డికి చెందిన భాజలలితను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు నాయకులతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, సంఘాన్ని బలోపేతం చేస్తూ పదవికి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు, దీనికి జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, రాష్ట్ర సెక్రటరీ నీలం నర్సింలు పటేల్, మాజీ సర్పంచ్ ముల్క రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, రాష్ట్ర సెక్రటరీగా ఇందూరి తిరుపతి పటేల్, ఎక్స్ మాజీ జెడ్పిటిసి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో శానిటేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలోని రామిరెడ్డి రహదారి, వైష్ణవి ఆసుపత్రి సమీపంలోని శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆ ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించి చెత్త ఉండకుండా వెంటనే శుభ్రత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంటింటి చెత్తను ప్రతీ రోజూ సేకరించాలని, ఎక్కడైనా చెత్త పేరుకు పోకుండా రోజువారీ పర్యవేక్షణ చేయాలని, ఆసుపత్రులు, రహదారులు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని, చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయకుండా పౌరుల ఆరోగ్యం, శుభ్రమైన పర్యావరణం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలంటూ, స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధన కోసం మున్సిపాలిటీ పూర్తి నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కోనుగోలు చేస్తాం

-ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

(తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా



రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. ప్రస్తుత సీజన్ లో వరి సన్న రకం ధాన్యానికి మద్దతు ధర రూ. 2,389 నిర్ణయించి అదనంగా బోనస్ రూ. 500 చెల్లిస్తుందన్నారు.. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,బుల్లేట్ బాబు,సోసైటి చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,పల్లిపాటి కృష్ణ,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల సంక్షేమం మా ప్రాధాన్యం . . . ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి కలెక్టర్ పి. ప్రావీణ్య







-విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి...
-నాణ్యమైన వసతులపై కలెక్టర్ దృష్టి.

సంగారెడ్డి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

జిల్లాలోని బీసీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ హాస్టల్స్‌ను మరింత మెరుగుపర్చడంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణం లోని బాలురవసతిగృహం విద్యార్థులకు , హాస్టల్ గడ్డ బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులను, జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. వసతి గృహాల విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అయితే సమాజం, సంస్థలు బాధ్యతగా ముందుకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుంది అని తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణంలో కావడం కోసమే కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు శాత శాతం ఉత్తీర్ణమి సాధించాలని, మంచి మార్కులు విద్యార్థులు సాధిస్తే మరోసారి వచ్చే విద్యార్థులకు ఘనంగా సన్మానించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగం విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి ,వారి మధ్య కూర్చొని వాళ్లతో పాటు అల్పాహారం తీసుకున్నారు. వారి వసతి, భోజన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా విద్యార్థిలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భముగా బి సి సంక్షేమాధికారి జగదీశ్ మాట్లాడుతూ ... సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పంపిణీ చేసిన ఉపకరణాలు , విద్యా సౌకర్యాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ అభివృద్ధిలో భాగంగా ముందుకు వచ్చిన కిర్బీ సంస్థకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కిర్బీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర , హెచ్ ఆర్ నాగరాజు , వార్డెన్ గౌసుద్దీన్ సంబంధిత శాఖల అధికారులు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## కుల మతాలకు అతీతంగా మానవత్వం:

# కవ్వాల్‌లో కుంటాల గంగన్న అంత్యక్రియలు

-అందరూ మనసులే... మానవత్వమే ముఖ్యం అన్న కాంగ్రెస్ నేత షాకీర్ అలీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 25:

జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన వృద్ధులు కుంటాల గంగన్న (వయస్సు సుమారు 65 సం.లు) మరణం గ్రామంలో విషాదం నింపింది. ఈ సందర్భంగా, కవ్వాల్ గ్రామంలో మానవత్వ పరిమళాలు వెదజల్లాయి. రాజకీయ, కుల, మత భేదాలు లేకుండా గ్రామస్థులంతా ఒక్కటై గంగన్న అంత్యక్రియలను విజయవంతంగా నిర్వహించారు.

**నాయకులు, గ్రామస్థుల అండ:**

ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాకీర్ అలీ, కవ్వాల్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సక్రు నాయక్, కుంటాల లచ్చన్నతో పాటు గ్రామంలోని పెద్దలు, యువకులు అంత్యక్రియలకు హాజరయ్యారు. నాయకులు మరియు యువత కలిసి ఒకరి తర్వాత ఒకరు పాడెను మోస్తూ, గంగన్న అంతిమ యాత్రను స్మశానం వరకు సాగనంపారు. నాయకుల అండదండలతో ఆ కార్యక్రమం సజావుగా పూర్తయింది.



**"కుల మత భేదం లేకుండా మేమంతా ఒకటే"**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షాకీర్ అలీ మాట్లాడుతూ, అందరిలో ఐక్యతా స్ఫూర్తిని నింపే సందేశాన్నిచ్చారు. “కుల మత భేదాలు లేకుండా మేమంతా ఒకటే, అందరూ మనసులే” అని ఆయన ఉద్ఘాటించారు. ఒక వ్యక్తి కష్టం లేదా మరణం సంభవించినప్పుడు, మానవత్వంతో ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలన్న సందేశం ఈ అంతిమ యాత్రలో స్పష్టంగా కనిపించింది. కవ్వాల్ గ్రామస్థులు ప్రదర్శించిన ఈ ఐక్యత, మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచింది.

# బాచుపల్లి లో వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 25:

వందేమాతరం గీతం పూర్తి చేసుకుని 150 సంవత్సరాలు గడిచిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ బాచుపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుకకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొల్లి మాధవి హాజరై వందేమాతరం గీతాన్ని ప్రధానోపాధ్యాయులు గాలయ్య, విద్యార్థులతో కలిసి ఆలపించారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి మాట్లాడుతూ ఈ చారిత్రత్మక సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటుందని, వందేమాతరం కేవలం ఒక పాట మాత్రమే కాదుని, భారతదేశ జాతీయోద్యమంలో



స్ఫూర్తిని రగిలించిన గీతమని అన్నారు. దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీక వందేమాతరం అని గీతం భరతమాతను నమస్కరించుకునే పాటగా పేర్కొన్నారు. బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వందేమాతరంఏ150 ఉత్సవ కమిటీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణ మూర్తి,



ఉపాధ్యక్షులు గోపతి సురేష్, ఉదయ్ కిరణ్, విజయ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు దాసి నాగరాజు, మల్కాజ్ గిరి మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, రెపన్ కాశి, మహిళా మోర్చా భార్గవి రెడ్డి, కార్యదర్శి హరిత, శివప్రసాద్, హరీష్, కోశాధికారి ప్రహ్లాద్, బీజేవైఎం అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా స్థాయి పూర్వ ప్రాథమిక బోధకుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 70 ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక విద్యను అధికారికంగా ప్రారంభించడం జరిగిందని ఈ పాఠశాలల్లో బోధకులు, ఆయాలను కూడా నియమించామని తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన పూర్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం వాటిలో ఫర్నిచర్ క్రీడా పరికరాలు సరఫరా చేయనున్నట్లు



తెలిపారు. అన్ని పాఠశాలలలో విద్యార్థులను ఆకర్షణీయంగా నిలిచే విధంగా రంగు రంగులతో గదులను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని, నూతనంగా ఎంపికైన బోధకులు పూర్తిస్థాయి ఆసక్తితో విద్యార్థులను ఆటపాటలతో ఆడిస్తూ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా జాయ్ ఫుల్ లర్నింగ్ క్లాస్ రూమ్ వాతావరణం ఉండాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు ఈ



పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అకాడమీ అధికారి వేణుగోపాల్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి నాగవేందర్, రిసోర్స్ పర్సన్స్ నర్సింగ్ రావు,హరి ప్రసాద్, లింబాద్రి నవీన్ , ప్రశాంత్,భవాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి గల కారణాలను బహిర్గతం చేయాలి

**-విద్యార్థి సంఘాల డిమాండ్.**
**-బోధన్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

**కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 25.**

బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మైనార్టీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి మృతి పట్ల కారణాలను బహిర్గతం చెయ్యాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు విద్యార్థి సంఘాల నాయకుల కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ బోధన్ డివిజన్ చైర్మన్ డి. నాగరాజు నాయకులు ఎన్. బాల్ రాజ్ లు మాట్లాడుతూ.... నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం ఘన్ పూర్ గ్రామంలో గల బాలుర మైనారిటీ గురుకులంలో 10వ. తరగతి చదువుకునే ముసా అనే విద్యార్థి 23 వ. తేదీ నాడు అర్ధరాత్రి ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. విద్యార్థి మృతదేహానికి పోలీసుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు చేశారు. దీనికి గల కారణాలు ఏమిటనేది 24 గంటలు గడిచిన, ఇంకా తెలియపర్చడంలో ఆలస్యం జరుగుతుంది కాబట్టి దీనిపై పాలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. తక్షణమే విద్యార్థి మృతిపై సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి విషయాలను బహిర్గత పరచాలని, ఒకవేళ ఆత్మహత్య కాకుండా హత్య అయితే కారకులైన దోషులపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని... హాస్టల్ లో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు విజ్ఞప్తి



చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు, డివిజన్ నాయకులు రాజన్న, పిడిఎస్యు (ఎస్) జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ డివిజన్ నాయకులు సాయిబాబా, టి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, యు ఎస్ ఎఫ్ ఐ బోధన్ డివిజన్ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు రవి లు పాల్గొన్నారు.

# అక్రమనిర్మాణాలపై చర్యలు ఏవి అధికారులు

**-క్షేత్ర స్థాయిలో టీపీఓల పర్యవేక్షణ ఎక్కడ..?**
**-బిల్డర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు టీపీఓలను భయపెట్టిస్తున్నారా.?**
**-సికింద్రాబాద్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు...**
**-చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం...**
**-సీజ్ చేయకుండా వదిలివేయడం లో అంతర్యమేమి..?**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 25:**

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. అధికారులను బిల్డర్లు భయాందోళనకు గురిచేస్తూ స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో బిల్డర్లు చేసే అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధుల మద్దతు ఉందంటూ ఫిర్యాదుదారులను,అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు బిల్డర్లు.. అధికారులు కూడా అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా వాళ్ల కు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరు చెప్పి కాలక్షేపం చేయడం తోనే సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది.

**డిప్యూటీ కమిషనర్,ఏసీపీ ల కొట్టువస్తున్న నిర్లక్ష్యం ధోరణి..**

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్, ఎసిపి నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.బిల్డర్లకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని కోర్టును ఆశ్రయిస్తే తప్ప అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు



ఉన్నాయి. మరి ప్రభుత్వాన్ని నియమనిబంధనలు ఎందుకో అధికారులకే తెలియాలి. భవనాల అనుమతి పత్రాలను రిపోర్టర్లకు కూడా అధికారులు ఇవ్వకుండా తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడం ఎంతవరకు సమంజసమో..

**అనుమతి రెండంతస్తులు నిర్మాణాలు అయిదారంతస్తులు..**

రెండు,మూడు అంతస్తులకు అనుమతులు తీసుకొని,అయిదారు అంతస్తులు నిర్మాణాలు చేయడం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది. పక్కింటి నెంబర్ 11-4-322/20/44 అక్రమ నిర్మాణానికి ఎలాంటి సెట్ బ్యాక్లు లేవని గతంలో అధికారులు నోటీసులు పూర్తిగా జారీచేసి కూల్చి వేయడానికి సిద్ధంగా ఉండి కూడా కూల్చివేయకపోవడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. పక్కింటి నెంబర్ 12-11-41 అక్రమ నిర్మాణానికి రెండు అంతస్తుల అనుమతి ఉందని ఐదు అంతస్తులు ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా బిల్డర్ నిర్మించడంతో పాటు పది అడుగులు కూడా లేని ఇంత చిన్న గల్లీలో ఎలా



నిర్మిస్తున్నారని స్థానికులు అనేక ఫిర్యాదులు చేశారు. అయితే బిల్డర్ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారులకు లంచాలు ఇచ్చి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పక్కింటి నెంబర్ 12-11-1579 అక్రమ నిర్మాణం బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో రహదారిపై అక్రమ సెల్లార్ అక్రమ అంతస్తులతో కమర్షియల్ నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన అధికారులు,స్థానిక కార్పొరేటర్ పేరు చెప్పిగా నే మౌనంగా ఉండడం వలన పలు అనుమానాలు తావిస్తుంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాల దందా జోరుగా చేస్తున్నారని ప్రతి అక్రమ నిర్మాణం వెనుక కార్పొరేటర్ హస్తం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేటర్లు ప్రజల సమస్యలు తీర్చడం పక్కనపెట్టి అక్రమ నిర్మానాలు చేయించి, సొమ్ము చేసుకోవడమే ఆనయవాయితీగా పెట్టుకున్నారు. మరి ఇలాంటి అవినీతి కార్పొరేటర్ లను ఎందుకు ప్రజలు ఎన్నుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు,డిప్యూటీ,జోనల్ కమిషనర్లు ఇప్పటికైనా స్పందించి,ఈ అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో రోడ్డు మరమ్మతులు ప్రారంభం-ప్రయాణికులకు ఊరట

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 25:**

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రోడ్డు పరిస్థితి తీవ్రంగా దెబ్బతినడంతో ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంగళవారం రోడ్డు తాత్కాలిక మరమ్మతుల పనులు చేపట్టినట్లు ఆర్టీసీ కంట్రోలర్ ఎస్. రాములు తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా గుంతలు పెరగడంతో బస్సులు లోపలకు వెళ్లడం కష్టసాధ్యమైపోయింది. గుంతల రోడ్డు కారణంగా బస్సులు ఎడతెగని సమస్యలు ఎదుర్కొన్నాయి. ప్రయాణికులు బస్సులో ఎక్కడం-దిగడం సమయంలో ప్రమాద భీతికి గురయ్యారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వనపర్తి డిఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారని రాములు తెలిపారు. ఆర్టీసీ డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్ పర్యవేక్షణలో గుత్తేదారుడి సహకారంతో జెసిబి యంత్రాల ద్వారా గుంతలను నింపి కంకర మట్టి పోసి రోడ్డు ఉపరితలాన్ని చదును చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్లో శాశ్వత రహదారి పనులు చేపట్టనున్నట్లు, సంబంధిత పనులకు నిధులు ఇప్పటికే మంజూరైనట్లు అధికారులు వెల్లడించారు. అప్పటివరకు తాత్కాలిక మరమ్మతుల ద్వారా సమస్యను కొంతమేర తగ్గించామని తెలియజేశారు. రోడ్డు సరిచేయడంతో ప్రయాణికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే సమస్య పూర్తిగా తీరు లేదు మట్టి మరమ్మతులకు మాత్రమే పరిమితమైన ఈ పనులు వర్షంలో పెద్దగా ఉపయోగం ఇవ్వడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెబ్బేరు బస్టాండ్లో 10 నిమిషాల వాన పడినా రోడ్డు పూర్తిగా బురదమయమై పాదరక్షకాలు నడవలేని పరిస్థితి



ఏర్పడుతోంది. వానొస్తే తడిసే, గాలి వీచితే దుమ్ము విచ్చే పరిస్థితి నెలకొని, రద్దీ సమయంలో ప్రజలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు నిజమైన పరిష్కారం శాశ్వత రోడ్డు నిర్మాణమేనని, ప్రభుత్వం దీనిపై వేగంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పెబ్బేరు బస్టాండ్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో పనులు చేపట్టకపోతే సమస్యలు తిరుగుతూనే ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు.

# మహిళల అభ్యున్నతికై సోదరుడిలా తోడుంటా

**- ఎమ్మెల్యే రామారావు పటేల్**
**- లోకేశ్వరంలో మహిళా ఇందిరా శక్తి చీరల పంపిణీ**
**- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**లోకేశ్వరం నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక):**

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వారి అభ్యున్నతికై తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమనికి మంగళవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేశారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రతి మహిళకు చీరలు అందేలా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం వట్టోలి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుండి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు కావటంతో పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 10 లక్షల నిధులతో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి సైతం భూమి పూజ చేసారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వాస్తాపూర్ గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణనికి ఎమ్మెల్యే రామారావు పటేల్ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధి



కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో అంగారి రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు బొడికే సాయన్న, సీనియర్ నాయకులు మెండె శ్రీధర్, చిన్నారావు,సుదర్శన్ రెడ్డి,కపిల్, జైసాగర్ రావు, మేకల సాయందర్,తోకల సరస్వతి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 25:**

నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధి మధురా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న అష్ట లక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేట కు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా డేవలప్పర్స్ అధినేత ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, గర్భగుడి శిఖర నిర్మాణం కోసం 3,00,000/- రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మీ సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు. మధురా నగర్ కాలనీలో అష్ట లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దాతలు ముందుకు వచ్చి వస్తురూపేనా,ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం,ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్షల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగ మురళి కృష్ణను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానాని ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు,పి.రాంబాబు,సి హెచ్.లింగయ్య, హన్మంత్ రావు, చలసాని హేమంత్ రావు,ఆర్.ఏ.మద్దయ్య,రామ లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య మధ్యం దుకాణం

**-ఆలయముకు100 మీటర్ల లోపు ఏర్పాటు కాలనీ వాసులకు ఇబ్బంది**
**-ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన చక్రిపురం వెల్ఫేర్ అసోసియేషన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక**

చక్రిపురం ప్రాంతంలో జననివాస ప్రాంతం ఆలయానికి సమీపంలో ఉన్న మద్యం దుకాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసంలో కలవడం



జరిగింది చక్రిపురం వెల్ఫేర్ అసోసియేషన్ వారి నివాస ప్రాంతానికి సమీపంలోని ఆలయానికి అత్యంత సమీపంలో (సుమారు 100 మీటర్ల పరిధిలో) ఉన్న మద్యం దుకాణం వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులనుఎదుర్కొంటున్నారు అని వారు తెలిపారు ఆ ప్రాంతం లోని శాంతి భద్రత సామాజిక వాతావరణం తీవ్రంగా దెబ్బ తిన్నాయని ముఖ్యంగా సాయంత్రం రాత్రి సమయంలో మద్యం దుకాణానికి వచ్చే కస్టమర్లు దుకాణం దాని పరిసర రహదారుల వద్దే తిరుగుతూ ఉండటం వల్ల స్థానికులకు భారీగా అసౌకర్యం కలుగుతోంది. వారి అనుచిత ప్రవర్తన గోల గోల తో నివాసుల రోజువారీ జీవనశైలిపై ప్రతికూల ప్రభావం పడుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సినీ నటుడు సూర్య యాదయ్య వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేగుంట గ్రామం లో చీరల పంపిణీ కార్యక్రమంలో వివాదం

**మల్లాపూర్ నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక)**

ఇందిరా మహిళా శక్తి లో భాగంగా రేగుంట గ్రామంలో రసాభాస చోటు చేసుకుంది. మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో



ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మహిళా సంఘం భవనం లేదా గ్రామపంచాయతీ కార్యాలయం లాంటి ప్రభుత్వ ప్రదేశాల్లో కాకుండా, స్థానికంగా ఒక్క షట్టర్ రూమ్ లో చీరలు పంపిణీ చేస్తున్నారని గ్రామంలోని పలువురు మహిళలు ఆరోపించారు. తమకు నచ్చిన వారికే చీరలు అందజేస్తూ వివక్ష చూపుతున్నారని మహిళలు ఆరోపించడంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల ఎంపీడీఓ శ్రీకాంత్ రేగుంట గ్రామాన్ని పరిశీలించేందుకు చేరుకున్నారు. ఎంపీడీఓ గ్రామానికి రాగానే ఆగ్రహించిన మహిళలు, గ్రామస్తులు గ్రామపంచాయతీ ఆవరణలో ఆయనను ముట్టడిస్తూ చీరాల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని సమస్యలను వివరించారు. ఎంత సముదయించిన మహిళలు వినకపోవడం తో ఎంపీడీవో తిరిగి వెళ్ళిపోవడం వివాదం కాస్త ఇంకా చెలరేగినట్టు అయింది.

# పంట నష్టపరిహారం కోసం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 25**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామానికి చెందిన తప్పెట మనవ్వ భర్త మల్లయ్య అను నీరు పేదరాలు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తనకు ఉన్న కొద్దిపాటి సాగు భూమి సర్వేనెంబర్ 254 లో ఉన్న ఎకరం 30 గుంటల వరి పంట వరదల వల్ల పూర్తిగా కొట్టుకపోవడం జరిగిందని తహసిల్దార్ మోకా పై వచ్చి పరిశీలన చేసి ప్రభుత్వపరంగా వచ్చే పంట నష్టపరిహారాన్ని ఇప్పించాలని తాహసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందించారు

# ప్రతి విద్యార్థి వందేమాతరం గీతాన్ని నేర్చుకోవాలి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**సంగారెడ్డి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......**



వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి లోని సాయిబాబా దేవాలయం చౌరస్తా వద్ద మంగళవారం బిజెపి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. దేశ పౌరుల భావితరాలకు వందేమాతరం గీతాన్ని ప్రతి పౌరుడు నేర్చుకోవాలని చదువు రాని వారు కూడా ఈ గీతాన్ని నేర్చుకుని ప్రతి ఒక్కరూ జాతీయ గీతాన్ని వందనంతో వాడుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ యొక్క సభలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపి వంశీక్రిష్ణపై ఎందుకీ వివక్షా

**-ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్25 ( తెలంగాణ పత్రిక )**




ప్రజలచే ఎన్నుకోబడిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీక్రిష్ణ ప్రోటోకాల్ విషయంలో అధికారులు వివక్ష చూపెట్టడం దారుణమని మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రెండేళ్ళుగా ఎంపి పట్ల చూపెడుతున్న వైఖరి గర్హనీయమన్నారు. ఈనెల 24న జరిగిన ఇందిరమ్మ సంబరాలు చీరల పంపిణి కార్యక్రమానికి ఎంపి వంశీక్రిష్ణను ఆహ్వానించకుండా అవమానపరిచారని ఆవేదన చెందారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్న కార్యక్రమంలో స్థానిక ఎంపికి ప్రోటోకాల్ ఉండదా అని ప్రశ్నించారు. ఇదేవిషయమై అనేకమార్లు లిఖితపూర్వకంగా లేఖలు ఇచ్చినప్పటికీ, అధికారుల తీరులో మార్పు రావడంలేదన్నారు. ప్రోటోకాల్ విషయంలో ఎంపి గడ్డం వంశీక్రిష్ణను అవమానించిన జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండారి సునిల్ గౌడ్, పెరుక నవీన్, గంగుల సంతోష్, తాజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవట్రస్టు ఆద్వర్యంలో 28న మెగా ఉద్యోగమేళా

**-సద్వినియోగం చేసుకోవాలని నేతల పిలుపు..**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్25 ( తెలంగాణ పత్రిక)**



యాదవ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నవంబర్ 28న మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శిలారపు పర్వతాలు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్టు 9వ వార్షికోత్సవం సందర్భంగా జాబ్ మేళా చేపడుతున్నట్లు, వెయ్యిమంది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రణాళికలు చేసినట్లు వివరించారు. నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. పెద్దపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద ఉదయం 10గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు జరుగునని తెలిపారు. అనంతరం జాబ్ మేళా పోస్టరును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జీవో 46తో బీసీల రాజకీయ సమాధి

**-సర్పంచ్ ఎన్నికల్లో జరుగుతున్న అన్యాయంపై రగులుతున్న బీసీలు**

**-బీసీలకు అన్యాయం చేసిన ప్రభుత్వాలపై బీసీల తిరుగుబాటు తప్పదు**

**-అప్పుడు జీవో నెంబర్ 9ని విడుదల చేసిన ప్రభుత్వంమే..ఇప్పుడు జీవో నెంబర్ 46ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసింది**

**-కాంగ్రెస్ ప్రభుత్వం పై విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్ ఫైర్**

**జయ శంకర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,తెలంగాణ పత్రిక:(నవంబర్, 25)**

బీసీ రిజర్వేషన్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46ను తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం చేసుకోవడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం ఆగమేగాలతో జీవో నెంబర్ 46ను తీసుకువచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచ్ లుగా చేయడం కోసం అగ్రకుల నాయకులు కుట్రలు, కుతంత్రాలు చేస్తూ..బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లులు పెట్టి చట్టం చేసే సందర్భంలో మద్దతిచ్చిన రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెట్టాయని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రితో పాటు రాష్ట్రంలో సర్పంచ్ లను కూడా అగ్రకులాలను చేయాలనే కుట్రతోనే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46తో జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 18 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలను అవలంబించడం వలన బీసీలకు తెలంగాణలో రాజకీయ సమాధి జరుగుతుందన్నారు. బీసీల కోసమే ఉన్నానంటూ చెప్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రికి రాత్రే జీవోను తెచ్చి బీసీల జీవితాలను చీకట్లోకి నెట్టివేసిందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడకుండా..బీసీలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం



ఎందుకు పారిపోతుందని ఆయన ప్రశ్నించారు. జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు వేల గ్రామ పంచాయతీలు రిజర్వేషన్ అయ్యాయని, బీసీ రిజర్వేషన్ కాబడిన గ్రామ పంచాయతీల బీసీ నేతల సంతోషం ఎన్నో రోజులు నిల్వలేదని, జీవో నెంబర్ 46తో బీసీల రాజకీయ సమాధి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 46ను రద్దు చేసే వరకు..బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించే వరకు గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఆపేది లేదని యాదగిరి గౌడ్ హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట, నవంబర్ 25,(తెలంగాణ పత్రిక)**

సదాశివపేట మండలం వివిధ గ్రామాల లబ్ధిదారులకు 26 మందికి 6 లక్షల 30 వేల 500 రూపాయల చెక్కులు మరియు సదాశివపేట పట్టణంలోని 24 మందికి ఐదు లక్షల 59వేల 500 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిది ఉడుత సహాయంగా ఉంటుందని బిఆర్ఎస్ మండల కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, చింత గోపాల్, బరాడి శివ, సమీ, నాగుల విజయకుమార్ మండల అధ్యక్షులు అంజన్న, ఆరిపోద్దిన్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, సలావుద్దీన్, మాజీ-సర్పంచులు, మాజీబి ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# సిగాచి మృతుల కుటుంబాలకు వెంటనే పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి

**- మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్**

**-పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 25 తెలంగాణ పత్రిక**



సిగాచి పేలుడు ఘటన జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం అందించకపోవడం తీవ్ర అన్యాయమని మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాశంమైలారం పారిశ్రామికవాడలో జరిగిన సిగాచి పేలుడు ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం పూర్తి అండగా నిలవలేదని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో కలెక్టరేట్ ముట్టడితో బాధితులకు 25 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారని, ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన 1 కోటి రూపాయల పరిహారంలో మిగతా 75 లక్షలు ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర-రాష్ట్ర శాఖలు, అలాగే నిపుణుల కమిటీ అందించిన నివేదికల ప్రకారం పరిశ్రమ యాజమాన్య లోపాల వల్లే ప్రమాదం జరిగినట్లు హైకోర్టుకు రిపోర్ట్ సమర్పించినప్పటికీ, వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం రక్షణ కల్పించడం ఆశ్చర్యకరమన్నారు. "ఎవరి స్వార్థం కోసం అధికారులు పని చేస్తున్నారు? ఎందుకు బాధితులకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గారికి బహిరంగ లేఖ రాసి పూర్తి పరిహారం ఇవ్వాలని కోరినా ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు."ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మృతుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి. లేనిపక్షంలో మరోసారి ఉద్యమించక తప్పదు. బాధితుల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది" అని గడీల శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

# గీతంలో మోహినియాట్టం పుస్తక పరిచయం

**-ప్రపంచ నలుమూలల నుంచి వర్చువల్ గా పాల్గొన్న 50 మంది అధ్యాపకులు, పరిశోధకులు**

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 25 తెలంగాణ పత్రిక**




హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం 'మోహినియాట్టం: ఎ రీడర్, 1%ఁ%2 ప్రతులను' పరిచయం చేయడానికి వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచ నలుమూలల ఉన్న ప్రఖ్యాత ప్రొఫెసర్లు, పరిశోధకులు దాదాపు 50 మంది ఇందులో పాల్గొన్నారు. జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మైథిలి మరాట్, ఐఐటీ భువనేశ్వర్ లోని మానవతావాద అధ్యయన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కావ్య కృష్ణ ఈ పుస్తకానికి సంపాదకీయం వహించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, నృత్య పరిశోధన యొక్క పరిధిని సాంకేతికత, సౌందర్యశాస్త్రం దాటి విస్తృతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జాతీయవాదం, వలసవాదానంతర, ఇతర సామాజిక-రాజకీయ చట్రాలతో దానిని అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పది మంది ప్రముఖ ప్యానలిస్టులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నృత్య పరిశోధనకు అభివృద్ధి చెందుతున్న విధానాల గురించి, సమకాలీన అజెండాల ద్వారా గతం యొక్క దృక్పథాలు ఎలా రూపొందించబడుతున్నాయో కొలంబియా విశ్వవిద్యాలయంలోని బర్నార్డ్ కళాశాల ప్రొఫెసర్ ఉత్తర ఆశా వివరించారు. మోహినియాట్టంలో తన పరిశోధన ఆధారిత దేశీ కచేరీ నుంచి అంతర్దృష్టులను సీనియర్ గురు నిర్మలా పనిక్కర్ పంచుకున్నారు. మోహినియాట్టం సంగీత సంప్రదాయాల అన్వేషణను కళాకారిణి-పండితురాలు డాక్టర్ దీప్తి ఓంచేరి వివరించారు. తన అమ్మమ్మ వారసత్వాన్ని, ప్రపంచవ్యాప్తంగా నృత్య రూపాన్ని విస్తరించడానికి చేసిన ప్రయత్నాలను మూడవ తరం కళాకారాణి స్మిత రాజన్ విశదీకరించారు. కేరళ నుంచి కోల్ కతా వరకు మోహినియాట్టం ప్రయాణం, దాని సాంస్కృతిక పెరుగుదల గురించి ఫుల్ బ్రైట్ స్కాలర్ డాక్టర్ ప్రియదర్శిని ఘోష్ చర్చించారు. ఇతర వక్తలలో డాక్టర్ అనిషా రాజేష్ (హ్యూస్టన్), డాక్టర్ శ్వేత మంగళత్ (కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్, యూకే), డాక్టర్ కె.అమిత్ (కేరళ కౌన్సిల్ ఫర్ హిస్టారికల్ రీసెర్చ్), డాక్టర్ అశ్వతి రాజన్ (రాజగిరి కళాశాల) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం అంతర్దృష్టితో కూడిన స్ఫూర్తిదాయకమైనదిగా మమతా వి. కుమార్ అభివర్ణించారు. మోహినియాట్టం యొక్క విస్తృతమైన, సమగ్ర అవగాహనను ఈ కార్యక్రమం ప్రదర్శించిందని మాళవిక అజికుమార్ ప్రశంసించారు. సవరించిన సంపుటాలు భారతీయ నృత్య పరిశోధనలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తాయి. ఇది మోహినియాట్టంపై తొలిసారిగా సమగ్ర అవగాహనను కల్పిస్తోంది. ముఖచిత్రాన్ని బాల కళాకారిణి అవంతిక అనూప్ రూపొందించగా, అవి ఒక ప్రత్యేకమైన, వ్యక్తిగత స్పర్శను ఈ ప్రచురణలకు జోడించాయి.

# మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు రాయితీ పంపిణీ

-కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

తెలంగాణ తెలుగు దినపత్రిక. బోధన్. నవంబర్. 25.

. నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ లైన్స్ క్లబ్ లో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు మహిళా సంఘాల సభ్యులు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు సంఘాల ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్ మరియు పెట్రోల్ బంకు లు పెట్టుకోవచ్చు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది మహిళలందరూ ఒక యూనిట్ గా తయారై కలిసి కట్టుగా ఉండాలి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరమ్మా ఇండ్లకు. 60.కోట్లు మంజూరు 50. కోట్లు ఇచ్చేశాం అన్నారు. ఎస్ హెచ్



సి. ఆర్థిక అంశాలు సామాజిక అంశాలు. మహిళలకు వడ్డీ లేని రుణాలు సుమారుగా. 4.28.42000. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మంజూరు చేసింది మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని మహిళలు కోట్ల రూపాయలు సంపాదించుకోవచ్చు అని జిల్లా కలెక్టర్



వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృష్ణారెడ్డి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహ ఎమ్మార్వో విటల్. బోధన్ డివిజన్ ఇంచార్జ్ ఏపీఎం. రాచయ ఇంచార్జ్ ఏపిఎం సాయిలు మరియు మహిళా సంఘల అధ్యక్షులు అందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

# జన్నారంలో భద్రతా లోపాలు

-నకిలీ నెంబర్ ప్లేట్లతో వాహనాలు, యువత బహిరంగంగా 'మద్యపానం' - స్థానికుల నిరసన!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 25:

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలంలో రోడ్డు భద్రత, శాంతి భద్రతల అమలుపై స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహన నిబంధనల ఉల్లంఘన నుంచి రాత్రివేళల్లో యువత గుంపులుగా కూడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వరకు అనేక సమస్యలు మండలంలో పేరుకుపోయాయని, పోలీసు యంత్రాంగం మరియు రవాణా శాఖ అధికారులు తగిన దృష్టి సారించడం లేదని స్థానికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**నకిలీ నెంబర్ ప్లేట్ల 'దివ్య చక్రం': నిబంధనలకు విఘాతం**

జన్నారం మండలంలో వాహనాలకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోంది. టూ-వీలర్, త్రీ-వీలర్, ఫోర్-వీలర్ వాహనాలకు సంబంధించి 'దివ్య చక్ర వాహనాలు' పేరుతో ఒక వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్‌ను మరో వాహనంపై వాడుతున్న సంఘటనలు విస్తృతంగా ఉన్నాయని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. "ఒక నెంబర్‌కు మరొక వాహనాన్ని జోడించడం జరుగుతోంది. దీనిపై అధికారులు సరైన తనిఖీలు (వెహికల్ చెకింగ్) చేయడం లేదు. మోసపూరిత పద్ధతుల్లో వాహనాలు తిరుగుతున్నా, పట్టించుకునే నాథుడే లేడు," అని ఒక స్థానిక నాయకుడు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా నకిలీ నెంబర్ ప్లేట్లతో తిరగడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినా, నేరం జరిగినా అసలైన నేరస్తులను గుర్తించడం కష్టమవుతుందని, ఇది చట్టబద్ధతకే సవాల్ అని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామాలలో ప్రాపర్ చెకింగ్ లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని వారు విమర్శిస్తున్నారు.

**యూత్‌లో పెరుగుతున్న అసాంఘిక పోకడలు: పెట్రోలింగ్‌పై ప్రశ్నలు**

మండలంలో నెలకొన్న మరో ప్రధాన సమస్య రాత్రివేళల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ లోపం. రాత్రి సమయాల్లో పోలీసు పెట్రోలింగ్ అసలే కనిపించడం లేదని స్థానిక నాయకులు, పెద్దలు ఆరోపిస్తున్నారు. పెట్రోలిం గ్ లేకపోవడం కారణంగా యువత గుంపులు గుంపులుగా రోడ్లపై, నిర్మానుష్య ప్రాంతాలలో కూడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. బహిరంగ మద్యం సేవనం: ప్రధానంగా, యువకులు రోడ్లపై కూడి బహిరంగంగా మందులు తాగడం (మద్యపానం), సిగరెట్స్ స్మోకింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ముందస్తు నివారణ లోపం: "రాత్రి టైంలో పెట్రోలింగ్ చేయడం లేదు. దీనివల్ల గుంపులుగా కూడిన యువకులు గొడవలకు దిగినా, ఏదైనా సంఘటన జరిగినా ఎలా? ఇలాంటి సంఘటనలు పెరిగే కొద్దీ గ్రామీణ వాతావరణం దెబ్బతింటుంది," అని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రతి గ్రామంలో ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించాలని, ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరోధించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**అవగాహనా సదస్సుల ఆవశ్యకత**

సమస్యల నివారణకు కేవలం (చర్యలు) మాత్రమే కాకుండా, (అవగాహన) కూడా ముఖ్యమని గ్రామ పెద్దలు స్పష్టం చేస్తున్నారు. యువతకు శిక్షణ: ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్/మద్యపానం వల్ల కలిగే దుష్పరిణామాలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై గ్రామాలలో, ముఖ్యంగా స్కూల్స్ మరియు హాస్టల్స్ లో ప్రత్యేక అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. "యువతకు మంచి, చెడు గురించి తెలియజేయాలి. అప్పుడే వారు గుంపులుగా కూడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉంటారు," అని ఒక స్థానిక ఉపాధ్యాయుడు అభిప్రాయపడ్డారు. ?జన్నారం మండలంలో నెలకొన్న ఈ భద్రతా లోపాలు, అసాంఘిక కార్యకలాపాలపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, స్థానికుల ఆందోళనలను పరిష్కరించాలని మండల నాయకులు మరియు గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు. ?ఈ సమస్యపై పోలీసు, రవాణా శాఖల ఉన్నతాధికారుల నుంచి తక్షణ స్పందన కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో

# సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-డిసెంబర్ 31 లోపు పెండింగ్ ప్రీమెట్రి క్ స్కాలర్షిప్ దరఖాస్తులు సమర్పించాలి

-అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా చర్యలు

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో పెండింగ్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు డిసెంబర్ 31 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పెండింగ్ ఎస్సి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు, ప్రైవేట్ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఎస్సి విద్యార్థికి ఈ స్కాలర్ షిప్ చేరే విధంగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 5 నుంచి ఎనిమిదవ తరగతి చదివే ఎస్సీ బాలికలకు సంవత్సరానికి 1500 రూపాయలు, బాలురకు సంవత్సరానికి 1000 రూపాయలు, 9, 10వ తరగతి చదివే బాల బాలికలకు సంవత్సరానికి 3500 రూపాయల స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత విద్యా



సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ప్రీ మెట్రిక్, దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో వెంటనే డిసెంబర్ 31 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్సి విద్యార్థుల్లో పెండింగ్ స్కాలర్ షిప్ దరఖాస్తులు సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న బృందాలుగా విభజిస్తూ వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చూడాలని తెలిపారు.పాఠశాలల వద్ద ఎస్సి విద్యార్థుల సమర్పించిన స్కాలర్షిప్ దరఖాస్తు హర్డ్ కాపీలను విద్యార్థుల బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తిచేసి ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సి విద్యార్థులకు వెంటనే సమాచారం అందించి



ఈరోజుhttps://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో చివరి విద్యార్థి వరకు స్కాలర్షిప్ దరఖాస్తు బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తి చేసుకొని హర్డ్ కాపీలను ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సకాలంలో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని పక్షంలో నష్టపోవాల్సి ఉంటుందని, దీని పరిగణలోకి తీసుకొని అత్యంత ప్రాధాన్యత క్రమంలో ఈ పని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్.డబ్ల్యూ.ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతికి గల కారణాలను బహిర్గతంచేయాలి... విద్యార్థి సంఘాల డిమాండ్

బోధన్ పట్టణం :తెలంగాణ దిన పత్రిక నవంబర్.25

బోధన్ విద్యార్థి సంఘాల జెఏసీ. డివిజన్ చైర్మన్ డి. నాగరాజు నాయకులు ఎన్. బాల్ రాజ్ లు మంగళవారం రోజున మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థి మృతికి గల కారణాల విషయంలో సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాగరాజు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం ఘన్పూర్ గ్రామంలో గల బాలుర మైనారిటీ గురుకులంలో 10 వ తరగతి చదువుకునే మూసా అనే విద్యార్థి 23 వ తేదీ నాడు అర్ధరాత్రి ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. విద్యార్థి యొక్క మృతదేహానికి నిన్న పోలీసుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించడం కూడా జరిగి అంత్యక్రియలు పూర్తయినాయి. కానీ దీనికి గల కారణాలు ఏమిటనేది 24 గంటలు గడిచిన, ఇంకా తెలియపర్చడంలో ఆలస్యం జరుగుతుంది కాబట్టి దీనిపై పాలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కావున తక్షణమే విద్యార్థి మృతిపై సబ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి విషయాలను బహిర్గత పరచాలని,ఒకవేళ ఆత్మహత్య కాకుండా హత్య అయితే కనుక కారకులైన దోషులపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని. హాస్టల్ లో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఏ ఐ స్. బి జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు, డివిజన్ నాయకులు రాజన్న, పి డీ ఎస్ యూ (స్) జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ డివిజన్ నాయకులు సాయిబాబా, టి స్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, యు ఎస్ ఫ్ ఐ. డివిజన్ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు రవి లు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ

-కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించడం జరిగింది-ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి





ఖమ్మం జిల్లా బ్యూరో)

దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ నందు ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతి అతిధిగా హాజరై మహిళలకు చెక్కులు అందజేశారు ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ వడ్డీలేని రుణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాలకు ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నియోజకవర్గంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి 60 కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు త్వరలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సంగారెడ్డిజిల్లా రాయికోడు లోని సింగీతం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహఆదేశాలమేరకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం





సంగారెడ్డి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య గారు మహిళలకు చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చదువులు రాణిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని, మహిళల ప్రగతి దేశ ప్రగతి అన్నారు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3.5 కోట్ల రూపాయలను వారి అకౌంట్లలో జమ చేసిందన్నారు. 18 సంవత్సరాలు నిండి ఆధార్ కార్డు ఉన్న ప్రతీ ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విదర్భన్ రెడ్డి,మాజీ సీడీసీ చైర్మన్ శశికాంత్ పటేల్,మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ సిద్దన్న పటేల్,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్,మాజీ ఎంపీపీ బస్వరాజు పటేల్, శ్రీ వీరభద్రేశ్వర టెంపుల్ చైర్ మెన్ సతీష్ కులకర్ణి, టెంపుల్ డైరెక్టర్ లు భీమన్న,కృష్ణవేణి వీరేశం,మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ వినయ్ కుమార్,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,యూత్ అధ్యక్షుడు మూస పటేల్, నాయకులు మహమ్మద్ రఫిక్ మియా,రాజు కురుమ,సుల్తాన్, మాజీ pacs సొసైటీ చైర్మన్ బాలయ్య,డైరెక్టర్ బాలమని పెంటయ్య, మోగులయ్య, అనిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్, నాయకులు మహిళలు యువకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నారికేళ పూజా కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక

-సాహితీ రాము గురు స్వామి.



సదాశివపేట, నవంబర్ 25,(తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి లోని ఓడిఎఫ్ కాలనీలో సాహితి రాము గురు స్వామి గృహం వద్ద 18వ మహా పడిపూజ, నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాహితీ రాము గురు స్వామి మాట్లాడుతూ ఆదివారం నాడు 18వ నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని, ఆదివారం నాడు అత్యంత భారీ ఎత్తుగా మహా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శ్రీశైలం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథ్ రావు, సత్యనారాయణ, శివరాజు పాటిల్, చింత గోపాల్, చింత సాయినాథ్, బరాడి శివ, జయరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తానని

-కాంగ్రెస్ పార్టీ సర్కార్ బీసీలకు చట్టసభల్లో మా వాటా మాకు కల్పించాలని
-బీసీ ఐక్యతను చాటాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి, భూపతి శ్రీనివాస్, డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాలవంచ మండల కేంద్రంలోని, బీసీ లకు 42% శాతం కామరెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలంటే బీసీలు ఐక్యంగా ఉండి బీసీ చట్టం కోసం విద్య ఉపాధి ఉద్యోగం పోరాడాలని పిలుపునిచ్చిన ,పాల్వంచ టౌన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరవ శ్రీ చిన్నంశెట్టి రంగారావు నాయుడు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, భూపతి శ్రీనివాసరావు,, మాట్లాడుతూ, మున్నూరు కాపులు అన్ని బిసి కులాలతోనే సంబంధాలు పెంచుకొని ఐకమత్యంగా ఉండాలి రానున్న రోజుల్లో రాజ్యాధికారం రావాలంటే అందరినీ కలుపుకొని పోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసంశెట్టి అంజయ్య నాయుడు, గడ్డం ఆది బాబు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో కన్నుల పండుగగా మహిళలకు ఇందిరమ్మ చీరెల పంపిణీ...

-కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మార్కెట్ డైరెక్టర్ సునీల్..





వీణవంక ప్రతినిధి, నవంబర్ 25( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రం లో ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా మంగళవారం ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేసిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎక్కడ మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు సైతం కొలువుదీరుతారంట అని,కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడం, పావలా వడ్డీకే రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఒరేం రాజ్ కుమార్, లొకిని రాజయ్య, దసారపు రమేష్, మోటం శ్రీనివాస్, సీసీ ఆనంద్,తిరుపతి, పద్మ, శ్యామ్ సి ఏలు కదర్ల రాధ, గట్ల పద్మ, కదర్ల స్వప్న ఓబిలు నీల పద్మ, ఒరేం సంధ్య,వేణు లావణ్య, గ్రామ మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి- మల్లన్న పల్లె గ్రామాల మధ్య ధ్వంసం అయిన తారు రోడ్డు... నరకయాతన పడుతున్న వాహనదారులు

వీణవంక ప్రతినిధి, నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి - మల్లన్న పల్లె గ్రామాలను కలిపి రవాణా మార్గం 2 సంవత్సరాల క్రితం పాక్షికంగా దెబ్బతిని, గత సంవత్సరం నుండి వర్షాలకు పూర్తిగా ధ్వంసమై, తారు రోడ్డు నామరూపాలు లేకుండా ధ్వంసం అయిపోయింది. బ్రాహ్మణపల్లి గొల్లపల్లి నుండి మల్లన్న పల్లె గ్రామానికి వెళ్లేందుకు ఒకప్పటి తారు రోడ్డు, కంకర్ రోడ్డుగా మారి మట్టి రోడ్డును తలపిస్తూ, అడుగడుగునా గుంతల మయంగా మారి, వర్షం కాలంలో దారి వెంట ప్రయాణించే ప్రయాణికులకు వాహనదారులకు నరకయాతనను తలపిస్తూ, రాత్రి సమయాల్లో ప్రయాణాల్లో ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, వాహనదారులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామ సడక్ యోజన కింద వెంటనే నిధులు మంజూరు చేసి, మా గ్రామానికి బ్రాహ్మణపల్లి,ఘన్ముక్ల గ్రామాలకు రోడ్లు అనుసంధానం అయ్యేవిధంగా నిర్మాణం చేపట్టి, ఘన్ముక్ల - మల్లన్న పల్లి గ్రామాల మధ్య ఉన్నటువంటి బ్రిడ్జ్ ను పూర్తిగా తొలగించి, నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, మా గ్రామ ప్రజలకు, వాహనదారులకు, ప్రయాణికులకు అనువైన రహదారులను నిర్మించాలని, ప్రజా ప్రతినిధులను, జిల్లా అధికారులను, ఆర్ అండ్ బి అధికారులను మల్లన్న పల్లె గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

-పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరు కావాలి.
-మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి.

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,25 (తెలంగాణ పత్రిక):

ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నియోజవర్గ ఇంచార్జి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి ,జిల్లా ముఖ్య నేతలతో సన్నాహక సమావేశ నిర్వహించారు.దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి నాయకులతో కలసి చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న



నినాదమే ఉద్యమానికి ఊపిరైందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిందన్నారు.ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్ష దివస్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మాజీ చైర్మన్ లు , జెడ్పిటిసిలు, ఎంపీపీలు ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మండలాల నాయకులు, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మెదక్ పిఎసిఎస్, చైర్మన్ రెడ్డి, పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మెదక్, హవేలీఘనపూర్, శంకరంపేటఆర్ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి పట్లోరి. రాజు, గంగుల.విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు విశ్వం, భీమరి. కిషోర్, ఆర్కే శ్రీనివాస్, మాయ.మల్లేశం, నార్సింగ్ మాజీ వైస్ ఎంపీపీ. సుజాత శంకర్, జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రామవరం 1/70 ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్న బడా బాబులు

-వనం దాస్ గడ్డ సర్వే నంబర్ 20/1పై సమగ్ర విచారణ జరపాలి
-కొత్తగూడెం రెవిన్యూ మండల తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన, గిరిజన లంబాడి సమితి, నాయకులు,బానోత్ శ్రీనివాస్ నాయక్

కొత్తగూడెం ఆర్సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలం రెవిన్యూ తాసిల్దార్ గారికి ఫిర్యాదు ఈ రోజు (గిరిజన లంబాడి సుమతి జి ఎల్ ఎస్ & జే ఏ ఎస్ ) బానోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా జాయింట్ సెక్రెటరీ, బానోత్ రాజ్ కుమార్ నాయక్ ప్రచార సెక్రటరీ ఆధ్వర్యంలో ,రామవరం రెవెన్యూ సర్వేనెంబర్.20/1 ప్రభుత్వ అసైన్డ్ భూమి విషయంలో చట్ట ఉల్లంఘనం జరుగుతుంది. విచారణ జరిపిచర్యలు తీసుకోవాలని వినతి. కొత్తగూడెం మండలం రామవరం రెవెన్యూ గ్రామం వనం దాస్ గడ్డ 11 వార్డు పరిధిలో సర్వేనెంబర్.20/1 ప్రభుత్వ అసైన్డ్ భూమి కలదు. సర్వేనెంబర్.20 మరియు ఇతర అసైన్డ్ భూములను రామవరం, వనందాసుగడ్డ, చిట్టిరామవరం రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నా రు. అందులో కొంతమంది రైతులకు పట్టా హక్కు లు లేవు. అలాగేపట్టా హక్కు లు ఉన్న( పి ఓ టి ) చట్టం అమలులో ఉండటం వల్ల అమ్మకాలు కొనుగోలు చేయడం నిషేధం అని రెవెన్యూ శాఖ అధికారుల ద్వా రా ఆదేశాలు ఉన్నా యి. కొత్తగూడెం మండల పరిధిలోని రామవరం గ్రామం పూర్తిగా 1/70 ఏజెన్సీ ప్రాంతం. రామవరం గ్రామంలో ఏజెన్సీ చట్టాలు



అమలు అవుతున్నా యి. అయితేఇటీవల వనందాసు గడ్డవద్దగల సర్వే నంబర్.20/1లోని 12 ఎకరాల భూమిని కొంతమంది గిరిజనేతరులు మరియు ఇతర మండలాలకు చెందిన గిరిజనులతో కలిసి అసైన్డ్ చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తున్నా రు. జేసీబీ వాహనాలతో భూమిని చదును చేసివెంచర్లు వేస్తున్నా రు. లేఅవుట్ కు రెడీచేసి 200 గజాల ఇంటి స్థలాన్ని 6 లక్షలకు అమ్ము కుంటూ.. ఏజెన్సీ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ దందాకు తెరలేపుతున్నా రు. ప్రభుత్వ అసైన్డ్ భూమిని చట్టాలను ఉల్లంఘిస్తూ హాట్ కేకుల అమ్మేస్తున్నా రు.( పి ఓ టి ) చట్టం, ఇతర ఏజెన్సీ ప్రాంత చట్టాలు అమలులో ఉన్న ప్రాంతంలో యదేచ్ఛగా ప్రభుత్వ అసైన్డ్ భూములను అమ్ము కుంటూ ,సొమ్ము చేసుకుంటున్నా రు. (పి ఓ టి )చట్టం అమలులో ఉన్న భూమి బదలాయింపు కాదన్న విషయాన్ని కూడా బాధిత కొనుగోలుదారులకు చెప్పకుండా మోసం చేస్తున్నా రు. అదేసర్వే నంబర్.20లో స్థానిక గిరిజనులు ఎన్నో ఏళ్లుగా భూములు సాగు చేస్తున్న పట్టా హక్కు ల



కోసం అప్లై చేసుకుంటేమాత్రం ( పి ఓ టి ) చట్టం ఉందని, నిషేధిత జాబితాలో ఆ భూములు ఉన్నా యని, హక్కు లు ఇవ్వడం కానీ, భూ బదలాయింపు కానీ కుదరదని రెవెన్యూ అధికారులే రాతపూర్వక సమాధానం ఇస్తున్న దాఖలాలు స్పష్టం అవుతున్నా యి. కావున బహిరంగ మార్కెట్లో ప్రభుత్వ అసైన్డ్ భూముల్ని భూపదలాయింపు, ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ .. అమ్మకాలు జరుపుతున్న సదరు భూ అంశంపైపూర్తిస్థాయిలో ఉచారణ జరిపిబాధితులపై (ఎల్ టి ఆర్ ) (పి ఓ టి ), ఏజెన్సీ చట్టాల ఉల్లంఘన కేసులు నమోదు చేసిచట్టపరమైన చర్యలు తీసుకొని ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ అసైన్డ్ భూములకు రక్షణ కల్పిచాలని కొత్తగూడెం తాసిల్దార్ కి కోరుచున్నా ను, ఈ సమస్యను పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లుగా వారు చెప్పారు. లేనిపక్షంలో 1/70 చట్టాలను అతిక్రమిస్తే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, ఆపై కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జి ఎల్ ఎస్ & జేఏసీ,కమిటీ స్పష్టం చేసింది.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చెయ్యడమే ప్రభుత్వం లక్ష్యం

-మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 25

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీలేని రుణాల పంపిణి కార్యక్రమంకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆద్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం కు ముందు, స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం, పాలన విధానం వెలకట్టలేనిది అన్నారు.ఇందిరమ్మ పాలనలో రాజ భరణాల రద్దు, గరిబీ హటావో,బ్యాంకుల జాతీయకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు.గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రతి గ్రామంలో చేపట్టారని,ప్రస్తుతం తిరిగి మళ్ళీ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టెందుకు ప్రభుత్వం 5 లక్షలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక,సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండే రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు. అప్పటి నుండి మొదలు నేడు ఇందిరమ్మ చీరల పంపిణి తో పండగ కళ రెట్టింపు అయ్యింది. మహిళల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.పెట్రోల్ బంక్ ల ఏర్పాటు,ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు యూనిఫామ్ లను కుట్టే భాధ్యత మహిళా సంఘాలకే



అప్పగించామన్నారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని,ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధి కి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి పురోగతి ఆధారంగా లక్ష రూపాయల వరకు రుణ సహాయం అందేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, డిఆర్డిఓ రఘువరన్, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మండల సమాఖ్య సభ్యులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు . . . మాగంటి గోపీనాథ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 25:



జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సేవలను స్మరించుకుంటూ మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సంతాప తీర్మానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన రచయిత అందెశ్రీ కి కూడా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి నాలుగు దశాబ్దాలపాటు విశేష సేవలు అందించిన నాయకుడు మాగంటి గోపీనాథ్ రాజకీయ జీవితం యువతకు ఆదర్శమని అన్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, దాదాపు 30 సంవత్సరాలపాటు ప్రజలతో కలిసి పనిచేసి, అవకాశాలకోసం ఓపికతో ఎదురుచూసి, ప్రజాదరణతో ఎదిగిన నాయకుడని గుర్తుచేశారు.“2014లో నగరం నుంచి తాను మాగంటి, మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యేలుగా ఎన్నికై, గత 12 ఏళ్లలో మూడు సార్లు గెలిచి, కార్పొరేటర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలంతా ఒకే జట్టుగా కలిసి నగరాభివృద్ధిలో ముందంజలో ఉన్నామని అన్నారు. మా ప్రయాణంలో మాగంటి కీలక పాత్ర పోషించారు” అని అన్నారు. ప్రజల దగ్గర అపారమైన పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకున్న నిజాయితీ గల సేవకుడు మాగంటి అని అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమంలో ధూంధాం కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం కలిగించిన రచయిత అందెశ్రీ కృషిని కూడా ఆయన స్మరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అందెశ్రీ రచనలు, ఉద్యమపాటలు అమూల్యమని గుర్తుచేశారు. కౌన్సిల్ సమావేశంలో రెండు ప్రముఖుల సేవలకు ఘన నివాళులు అర్పిస్తూ తీర్మానం ఆమోదించారు.

## శ్రీ రామకృష్ణ సేవ సమితి, హనుమకొండ మరియు ఆర్య జనని ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

# అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన గర్భిణి స్త్రీల అవగాహన సదస్సు

-కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో పాటుగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి.

-తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 25





కార్యక్రమం మొదటగా జ్యోతి ప్రజ్వల చేసి, నాయిని విశాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామకృష్ణ సేవ సమితి వారు ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గర్భిణి స్త్రీలకు నవమాసాలు రానున్న తరానికి నాంది లాంటివని అన్నారు. పుట్టిన నుంచి పిల్లలను ఉత్తమ అలవాట్లు, క్రమశిక్షణ మంచి ఆలోచన విధానాలను అవలంబించేలా చూసుకోవాలని సూచించారు. తొమ్మిది నెలలు ప్రతి రోజు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని,ప్రతి గంటకు ఒకసారి గ్లాస్ వాటర్ తీసుకునేలా చూసుకోవాలి అని తెలిపారు. ఈ రోజు మా కుమారుడు నాయిని విశాల్ రెడ్డి 10 వ వర్ధంతి కావడం మీ అందరిలో తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవ సమితి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక :(నవంబర్, 25)

నాలుగు రోజులుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న జర్నలిస్టుల రీలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...**

నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు ప్రభుత్వానికి, ప్రజలకు వారధి అయిన పోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిస్ట్ సోదరులు ఇళ్ళ స్థలాలు కావాలని కోరగా ఇదే కలెక్టర్ కార్యాలయం దగ్గరలో స్థలాలు కేటాయించడం జరిగింది. తరువాత కొంతమంది జర్నలిస్ట్ సోదరులకు గణపురం మండలం, మైలారం గ్రామంలో 37 మంది జర్నలిస్ట్ సోదరులకు ఇళ్ళ స్థలాలు కేటాయించి వారికీ పట్టాలు ఆ రోజు కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ సోదరులకు కేటాయించి ఇళ్ళ స్థలాలు రద్దు చేయడం హెయమైన చర్య. జర్నలిస్ట్ సోదరులు నాలుగు రోజులుగా ఇక్కడ రీలే నిరాహార దీక్ష చేస్తూ ఇళ్ళ స్థలాలు ఇస్తే మేము ఇళ్ళు కట్టుకుంటామని చెప్పి చెప్పడం జరిగింది. కానీ ఈ రోజు ఉండేటువంటి ప్రభుత్వానికి మరి జర్నలిస్ట్ బాధలు పట్టడం లేదు. ఇక్కడ ఉండేటువంటి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఇటు నుంచే పోతున్న కనీసం వీళ్ళ సమస్యను పట్టించుకోలేదు. ఇక్కడ ఉండే జిల్లా కలెక్టర్ రోజు ఇక్కడి నుంచే పోతావున్నాడు, మరి వీళ్ళ సమస్య పరిష్కరించాలనే ఆలోచన రాకపోవడం చాలా బాధాకరం, ఏది ఏమైనా మీరు చేస్తున్నటువంటి పోరాటం న్యాయ పోరాటం కాబట్టి తప్పకుండా మీ ఇండ్ల పట్టాలు వచ్చి మీరు ఇల్లు కట్టుకునే మరి సందర్భం వరకు మేము పూర్తిగా మరి మా పార్టీ తరుపున మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని ఇప్పటికైనా హెచ్చరిక చేస్తున్నాం ఈ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ ఎందుకంటే సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉండేటువంటి మీడియా మిత్రులను ఈ రకంగా ఇబ్బంది పెట్టడం అనేది ఈ ధర్మం కాదు. ఎందుకంటే మా ప్రభుత్వమే ప్రజా పరిపాలనని చెప్తా ఉన్నారు, మీ ప్రజా పరిపాలన లో నాలుగు రోజుల నుంచి జర్నలిస్టులు రోడ్డు మీదకు వస్తే మీకు కనబడడం లేదా మరి ఇంత నిర్లక్ష్య ధోరణి ఎందుకు. తక్షణమే మరి జర్నలిస్ట్ సోదరులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలి. ఇవ్వకుండా ఇదే నిర్లక్ష్యం చేస్తే శాంతియుతంగా ఉండేటట్టువంటి ఉద్యమం ఇంకా మరింత తీవ్రమయ్యేటువంటి అవకాశం ఉంటది. అది భూపాలపల్లితో ఆగదు ఇది భూపాలపల్లి నుంచి మండలాలకు,మండలం నుంచి గ్రామాలకు అన్ని జిల్లాలకు కూడా విస్తరిస్తది అని హెచ్చరిక చేస్తూ, ఇప్పటికైనా తక్షణమే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# పీసీసీ చీఫ్ ముందే కాంగ్రెస్ వర్గాల ఘర్షణ





శివ్వంపేట/తెలంగాణ పత్రిక 25

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలోనే శివ్వంపేట కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ఎన్నో రోజులుగా పార్టీలో రగులుతున్న పార్టీ అంతర్గత విభేదాలు రాష్ట్ర అధ్యక్షుని రాకతో ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. మంగళవారం శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ శివ్వంపేటకు విచ్చేయగా ఆయనే ముందే కాంగ్రెస్ పార్టీ ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి.

**కొడకంచి వర్గం.. నవీన్ వర్గాల తోపులాట.**

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నర్సాపూర్ నుండి శివ్వంపేటకు చేరుకోగా ఘన స్వాగతం పలికెందుకు కొడకంచి వర్గం ఏర్పాట్లు చేసుకోగా.. ప్రధాన రోడ్డు మీద పీసీసీ చీఫ్ కాన్వాయ్ ఆపలేదు. కాన్వాయ్ లో ఆవుల రాజిరెడ్డి ఉండడం వల్లనే పీసీసీ చీఫ్ కాన్వాయ్ ను ఆపకుండా మమ్మల్ని నిరాశకు గురి చేశారని ఆగ్రహించిన కొడకంచి వర్గం.. నవీన్ గుప్త వర్గం వద్ద కూడ పీసీసీ కాన్వాయ్ ను ఆపొద్దని భీష్మించడంతో గొడవ మొదలైంది. నవీన్ ఇంటి వద్ద రోడ్డుపై మహేష్ కుమార్ గౌడ్ కాన్వాయ్ ను నవీన్ వర్గం ఆపడంతో ఒక్కసారిగా గొడవ మొదలైంది.మేము ఆపమంటే ఆపలేరు గాని ఇక్కడేందు కాన్వాయ్ ఆపడమని ఆగ్రహించిన కొడకంచి వర్గం అభ్యంతరం తెలపడంతో గొడవ మొదలైంది.ఇరువర్గాల నాయకులు ఒకరినొకరు తోపులాడుకుంటు.. కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఇరువర్గాల ఘర్షణ మధ్య పోలీసులు పీసీసీ చీఫ్ కాన్వాయ్ ను నాయకులు పోలీసులు ముందుకు సాగించారు. నాయకుల తోపులటల మధ్య సాగిన పీసీసీ చీఫ్ కాన్వాయ్ అమ్మవారి శక్తిపీఠం వరకు సాగింది. శివ్వంపేట పర్యటనకు విచ్చేసిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త గజమాలతో సత్కరించారు. తిరుగు ప్రయాణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ ఇంటిలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అల్పాహారం ఆరగించి, తేనేటి విందులో పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ధన్వంతి దంపతులు

దేవరుప్పుల, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):





టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి, టిపిసిసి సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులుగా నియమించినందుకు గాను ధన్వంతి దంపతులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరిని కలుపుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని దంపతులిద్దరూ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల్లో వచ్చే స్థానిక సంస్థల్లో ఘన విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు.

## అబ్బోజు నరేష్ జన్మదిన వేడుక కు హాజరైన గన్నోజు గోవిందమ్మ

(తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





అబ్బోజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయ్ కిరణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నోజు గోవిందమ్మ హాజరై, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయ్ కిరణ్ ఆరోగ్యంగా, ఆనందంగా మంచి భవిష్యత్తుతో ఎదగాలంటూ ఆమె ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో అబ్బోజు ఉదయ్ తరుణ్, అబ్బోజు బావనప్రియా, కరాటే వేణు, సూదగని ఉపేందర్, మార్కం లింగయ్య, చిలువేరు బాబు, గుణిగంటి రమేష్, వీరభద్రమ్, కాతజి, చుక్కమ్మ, అబ్బోజు వర్షిత, గన్నోజు సుస్మిత, ఉప్పోజు స్పందన, స్రవంతి, మమత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.అందరూ కలసి ఉదయ్ కిరణ్ కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించి, పుట్టినరోజును హర్షాతిరేకాల మధ్య జరుపుకున్నారు. కార్యక్రమం కుటుంబసభ్యులు, అభిమానులతో సందడిగా సాగింది.

## 76వ భారత రాజ్యాంగ దినోత్సవంను భారతదేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుందాం

-తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక. 25




భారత రాజ్యాంగ దినోత్సవం ను తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో మరియు మండల కేంద్రాల్లో గ్రామస్థాయిలో ఘనంగా నిర్వహించుకోని, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని భారత రాజ్యాంగంపై నిర్మితమవుతున్న ప్రజా వ్యవస్థల గూర్చి సంక్షిప్తంగా ప్రజలకు రాబోయే యువతరానికి వివరించి చెప్పాల్సిన బాధ్యత అంబేద్కర్ వాదులపై ఉన్నది, కావున అంబేద్కర్ వాదులు, మేధావులు, ఉద్యమకారులు ,కళాకారులు, విద్యార్థి నాయకులు ,మహిళా సంఘాల నాయకులు అందరు కూడా విధిగా రేపు జరగబోయే భారత రాజ్యాంగ దినోత్సవాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేస్తూ, సబ్బండ జాతులకు, జీవరాశులకు ఈ నేలపై ఉన్న ప్రతి జీవికి హక్కును కల్పించే విధంగా భారత రాజ్యాంగంను ప్రపంచంలోనే సుసంపన్నమైన రాజ్యాంగంగా భారత రాజ్యాంగం విరజిల్లుతుంది.... దానికోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని, భార్య, పిల్లలను కోల్పోయి కూడా తరతరాలు,యుగయుగాలుగా అరాచకాలకు గురి అవుతున్న బడుగు బలహీన నిమ్నవర్గాల జాతుల కోసం భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా రాజరికపు వ్యవస్థ అరాచకమైనటువంటి దుర్మార్గమైనటువంటి రోజుల నుండి విముక్తి జరిగింది అంటే భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే అనే స్పష్టంగా చెప్పగలం.... కాబట్టి రేపు ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద జరుగు కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమతా సైనిక్ దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవం

వాంకిడి, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మంగళవారం 98వ సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 1927 నవంబర్ 25న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజ రక్షణ కోసం సమతా సైనిక్ దళ్‌ను స్థాపించారని సంస్థకు 98 సంవత్సరాలు పూర్తి అయ్యాయని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కర్, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ తెలియజేశారు. అణగారిన వర్గాల రక్షణ, కులవ్యవస్థ నిర్మూలన కోసం యువకులను సంఘటితం చేయడం సమతా సైనిక్ దళ్ ముఖ్య లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఎస్ ఎస్ డి అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ఏర్పాటు చేసిన మహత్తర సంస్థగా నాయకులు గుర్తుచేశారు. భారతీయ బౌద్ధమహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే మరియు ఉపాసకులు తిరుపతి, మనోజ్, అన్నరావు తదితరులు హాజరయ్యారు.

# కాలనీల అభివృద్ధికి పెద్దపీట

-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గం లోని కాలనీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి కృషితో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడు తున్నట్లుగా తెలిపారు. ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తునట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు కార్యక్రమంలో కాలనీ వాసులు అలీమ్,కనయ్య, కుమ్మరి రాజు, పులి రాజు సత్యనారాయణ సందీప్ భాస్కర్ బ్రహ్మం చాగ్రీ మధు స్వామి శంకర ప్రవీణ్ శ్రీధర్, పుల్లమ్మ జయ రెడ్డి సునీత వాసు ఎల్లేష్ గణేష్ లత ఉమా స్వామి తదితరులు పాల్గొన్నారు

## అడిషనల్ ఎస్పి సదానందం గౌడ్ సతీమణికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 తెలంగాణ పత్రిక

ఆత్మీయులు ములుగు అడిషనల్ ఎస్పి బొంగోని సదానందం గౌడ్ అన్నగారి సతీమణి బొంగోని వెంకటలక్ష్మి మంగళవారం రోజు ఉదయము పరమపదించారు. విషయం తెలియడంతో వారి స్వగృహం నందు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్. ఈ కార్యక్రమంలోతెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి జనార్ధన్ గౌడ్ మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, కక్కెర్ల మల్లికార్జున్ గౌడ్, యాదగిరి గౌడ్ జిల్లా గౌడ సంఘంనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రోడ్లు నిర్మాణం కొరకు కృషి



-ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక

పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ 8వ డివిజన్ మధురానగర్ గణేష్ నగర్ వాసవి నగర్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లో గత కొంత కాలంగా పురాతన రోడ్లు గుంతలతో ప్రజలు ఇబ్బంది పడ్తున్న సమస్యల ను పరిష్కారం కోసం నూతన రోడ్లు నిర్మించాలని స్థానిక ఏ ఈ సాయి కిరణ్ సూపర్వైజర్ రమేష్ రాథోడ్ తో కలిసి పర్యటించిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఈ కార్యక్రమం లో బస్తి వాసులు మధురానగర్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నరసింహ యాదవ్ ప్రధాన కార్యదర్శి జగదీష్ అశోక్ రెడ్డి వెంక రెడ్డి నగర్ యకాంత్ రవీందర్ వేణు శోభన్ శారద ఆకుల సురేష్ రఘు పటేల్ వాసవి నగర్ స్థానికులు కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ చారి కిషోర్ ప్రకాష్ రాజేష్ రహమతుల్లా నారాయణరెడ్డి సిద్ధులు గణేష్ సంతోష్ శిరీష వెంకటేష్ రామ్ రెడ్డి నగర్ వాసులు ప్రధాన కార్యదర్శి రాకేష్ భాను భాను రాములు నవీన్ వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న,నియమాకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు, రాయల శాంతయ్య

(కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులుగా, తోట దేవి ప్రసన్నను నియమించినందుకు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రుణపడి ఉండాలని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, అవకాశం కల్పిస్తుందని, ఎవ్వరు కూడా ఆ ధైర్య పడొద్దు, అని రాయల అన్నారు, ఒక బీసీ మహిళగా, జిల్లాలో తనకంటూ ముద్ర వేసుకొని, భద్రాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా, ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్నో వడి దుడుకులు ఎదుర్కొని, పార్టీ శ్రేయస్ కోసమే పని చేసిన మహిళా నాయకురాలుగా పేరుంది, బి ఆర్ఎస్ ప్రభుత్వంలో, ఎన్నో అక్రమ కేసులు పెట్టిన, ఎన్నో ఆశలు చూపించిన, అదరక బెదరక, పార్టీ కోసమే పని చేసిన, దేవి ప్రసన్న, అలాంటి మహిళకు, డిసిసి అధ్యక్షులుగా పట్టం కట్టింది, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో, పార్టీని ముందుండి నడిపించడంలో కీలకబాయెత్త పోషించాలని, రాయల సూచించారు, అందర్నీ కలుపుకొని, గ్రూపు రాజకీయాలకు తావుయకుండా, ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా, నేనున్నానని భరోసా కల్పించాలని, ఆయన కితావించారు, ఈ పదవ వచ్చినందుకు, నేను ఎంతో గౌరవ పడుతున్నాను, ఈ జిల్లాలో సీనియర్ నాయకుడిగా, గత 30 ఏళ్ల బట్టి, పార్టీకి కట్టుబడి, విధేయుడుగా పనిచేస్తున్నాను, నా సలహాలు సూచనలు, ఎల్లవేళలా మీకు అండదండగా ఉంటాయని, ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులు అందరికీ, నా హృదయ పూర్వక ధన్యవాదాలు

# మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

-ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్:25నవంబర్(తెలంగాణ పత్రిక)





మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా కాంతి మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మహిళలకు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల ను మంజూరు చేస్తుందన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ నుండి కాకుండా ఐకెపీ ఆధ్వర్యంలో మహిళ సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీరల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముధోల్, బాసర, తానుర్ మండలాలకు చెందిన మహిళ లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా చీరలను పంపిణీ చేశారు. దీంతో ఎమ్మెల్యేను ఐకేపీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముధోల్, బాసర ఎంపీడీవోలు లవకుమార్, దేవేందర్ రెడ్డి, ఏపీఎంలు గురు చరణ్, అశోక్, సులోచన, మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ,నాయకులు నర్సాగౌడ్,సాంఫ్లీ రమేష్, తాటి వార్ రమేష్, సతీష్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, లడ్డుపోతన్న,జీవన్, బోరిగాం కిష్టయ్య, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్







-మూలవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు, ప్రధాన రహదారి విస్తరణ,
-డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలనఅధికారులకు సూచనలు
-భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు చెల్లింపు

వేములవాడ, నవంబర్,25, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు.**

భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి





-ప్రజా సంక్షేమానికి పథకాల అమలు
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-వేములవాడ వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, నవంబర్,25, తెలంగాణ పత్రిక.

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎస్ హెచ్ జీలకు చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన రెండవ రోజు నుండే రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దాదాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగు పై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయిస్తున్నామని విప్ పేర్కొన్నారు.మహిళల ఆర్థిక ప్రగతితో.మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 112 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో రొండి రాజు, చెలకల తిరుపతి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళల అభివృద్ధి సాధ్యం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని జగన్నాధపురం,కేశవాపురం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీలో పాల్గొన్న-కొత్వాల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళల అభివృద్ధి సాధ్యం అని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని, జగన్నాధపురం, కేశవాపురం, గ్రామాలలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ, కార్యక్రమంలో, కొత్వాల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ప్రమాణస్వీకారం చేసిన రోజే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం





కల్పించారన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల లోపు విద్యుత్తు ఉచితం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ వంటి పథకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,గంధం నరసింహారావు, జగన్నాధపురం గ్రామ సమైక్య మౌనిక, తోట రమాదేవి, మాధవి, తోట లక్ష్మి,కుమారి, కవిత, కేశవాపురం గ్రామ సమైక్య మాలోతు సుగుణ, బండి జానకమ్మ, కళావతి, గంధం ఈశ్వరమ్మ, రాంశెట్టి లక్ష్మి, అల్లం స్వరూప, గుజ్జుల నాగమణి, గ్రామస్తులు బాలాజీ నాయక్, సతీష్, బ్రహ్మాచారి, నాగేష్, ఉదయ్‌కుమార్, చిన్న రాములు, రాకేష్, రమేష్, బాలాజీ, భాను ప్రసాద్, పూజారి బాబురావు, బాలకృష్ణ, నరసింహ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి అని పత్రాలను తగలబెట్టిన జేపీసీ సంఘాలు

**- అనంతరం మేనేజర్ మురళి కి మెమొరండం అందజేసిన.**

**- టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు, చీఫ్ జనరల్ సెక్రెటరీ, కాపు కృష్ణ**

కొత్తగూడెం ఆర్ సి నవంబరు 25 (తెలంగాణ పత్రిక )

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకోని వచ్చి కార్మికులు హక్కులను కాల రాస్తుంది.కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో, వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త కోడ్స్ ను రద్దు చేసి పాత 29చట్టాలనే, కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు. ఎట్టి





పరిస్థితుల్లోనూ ఆ నాలుగు కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ రోజు 25న వెంకటేష్ ఖనీ కోల్ మైన్ లో నాలుగు లేబర్ కోడ్స్ పత్రాలను తగలబెట్టడం జరిగింది, అనంతరం మేనేజర్ మురళి కి మేమోరాఅండం ఇవ్వడం జరిగింది. అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపడం జరిగింది, ఈ నెల 26 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం 3.30కు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటీయుసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్యనాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు పిట్ సెక్రటరీ ఏం ఆర్ కే ప్రసాద్ , ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, ఎండి, రజాక్, సిఐటియు నాయకులు శ్రీరామ్మూర్తి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు గడప రాజయ్య, గోపు కుమార్, విప్లవ కుమార్, హీరోలాల్, విజయ్, జిఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, వసంత్, మంగన్ రవి, రాజ్ కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు విడుదల

**-మినిస్టర్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు**

**-స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ నవంబర్. తెలంగాణ పత్రిక. 25

హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ .హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు. అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలు.కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు. చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు. సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు.ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు.భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867 మహిళా సంఘాలకు 85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు అందించారు.ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల హర్షం..

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చింది . హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగింది. మహిళా సంఘాలకు శు భాకాంక్షలు రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి



ముందుకు వస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి. ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఆ లోన్ల వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది.18 సంవత్సరాల పైన ఉన్నవారందరూ మహిళా సంఘాల్లో చేరాలి. ఆర్థికంగా ఎదగాలి.ప్రభుత్వం మీకు అన్ని రకాలుగా అండగా ఉంటుంది.ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుంది

# సర్వీసులో ఉన్న టీచర్ల రక్షణ కోసం పార్లమెంటులో చట్టం చేయాలి

**-టిఎస్ యుటిఎఫ్ డిమాండ్.**

శివంపేట/తెలంగాణ పత్రిక 25

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 25 న ప్రధాన మంత్రికి వినతిపత్రము ఇ మెయిల్ ద్వారా పంపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , గోమారం లో పాల్గొన్న గణిత ఉపాధ్యాయులు అందరూ ప్రధానమంత్రి గారికి వినతి పత్రం పంపడంలో పాల్గొన్నారు.. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని, డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్



టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని జి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్,జాన్ పాషా,కిరణ్ కుమార్,శివ కుమార్, వశురాం నరసింహారెడ్డి,సుబ్బారెడ్డి, లక్ష్మి మేడం, నాగవేణి మేడం,స్వప్న మేడం తదితరులు పాల్గొన్నారు

## వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయను అని స్పష్టం చేశారు ఆయన భార్య టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డిని బరిలోకి దింపుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో పార్టీ అగ్ర నేతల్లో రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి వచ్చి




మాట్లాడిన తన నిర్ణయంలో మార్పు ఉండదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం పని చేసే వారికి ఎప్పుడు నా యొక్క పరంగా అన్ని విధాల మంచే జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో పార్టీ నుంచి పని చేసే వారికి తప్పకుండా నేను సపోర్ట్ చేస్తానని ఆయన తెలపడం జరిగినది. కానీ ఎమ్మెల్యేగా పోటీ చేయను అనడం ప్రజల్లో చర్చనీయంగా మారింది. జగ్గారెడ్డి అంటేనే మాస్ అని అంటారు అది రీతిలో ఆయన వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు.

## మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

డోర్నకల్, 25 నవంబర్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వివో ఏ భద్రు నాయక్ అన్నారు. మంగళవారం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ నందు



చైతన్య వివో ఏ ఇందిరా కాంతి మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివో ఏ బద్రు నాయక్ ఆయన మాట్లాడుతూ .. మహిళలకు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల ను మంజూరు చేస్తుందన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను పీఎసీఎస్ నుండి కాకుండా ఐకెపీ ఆధ్వర్యంలో మహిళ సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీరల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీకి చెందిన మహిళ లబ్ధిదారులకు బద్రు నాయక్ చేతులమీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు భూక్య లక్ష్మి, కార్యదర్శి బానోతు పద్మ, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి

**- ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను చట్టబద్రత లేని నాలుగు కోడ్స్‌గా కుదించిన నిర్ణయాన్ని ఖండిస్తూ శ్రీ బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ



జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ గారి ఆదేశాల మేరకు,,జేఏసీ, ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలో నిర్వహించిన ఆందోళనల్లో, ఐఎన్టీయూసీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తీవ్ర ఆందోళనలతో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు, ఫిట్ కార్యదర్శిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ యండి.రజాక్, జాక్ నాయకులు పాల్గొని, దేశీయ పారిశ్రామిక రంగాన్ని దేశ%-%విదేశీ పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కొత్తగూడెం ఏరియా బొగ్గు గనుల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో మరియు డిపార్ట్మెంట్లలో కార్యాలల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గని యాజమాన్యాలకు,మెమోరాండాలు,సమర్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన,నాలుగు కోడ్స్ పత్రాలను దహనం, చేయడం ద్వారా తీవ్ర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు సెంట్రల్ కమిటీ నాయకులు బ్రాంచ్ కమిటీ నాయకులు ఫిట్ కార్యదర్శిలు ఆర్గనైజ్ సెక్రటరీ ఆల్ కమిటీ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

## గణేష్ నగర్ లో కొత్త మెడ్‌ప్లస్ స్టోర్‌ను ప్రారంభంచిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,నవంబర్25(తెలంగాణ పత్రిక)

గణేష్ నగర్‌లోమంగళవారం రోజున కరీంనగర్ లో 10వ మెడ్‌ప్లస్ స్టోర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు.తెలంగాణ ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ - కట్టమంచి ఉమాపతి రెడ్డి



మాట్లాడుతు మెడ్‌ప్లస్ బ్రాండ్ మందులపై 50శాతం నుండి 80శాతం తగ్గింపును అందిస్తోందని మెడ్‌ప్లస్ బ్రాండ్ ఇతర ప్రముఖ ఫార్మాస్యూటికల్ బ్రాండ్‌లు ఒకే రకమైన ఫార్ములేషన్ నాణ్యతను కలిగి ఉన్నాయి, వినియోగదారులకు సరసమైన నమ్మదగిన ఆరోగ్య సంరక్షణను నిర్ధారిస్తాయి ని,ఇతర బ్రాండ్‌లతో పోలిస్తే, మెడ్‌ప్లస్ బ్రాండ్ మందులు సగం ధరకే లభిస్తాయి. ఇతర బ్రాండ్ మందులు కూడా 20శాతం తగ్గింపుతో లభిస్తాయి అన్నారు.మెడ్‌ప్లస్ తెలంగాణ అంతటా విలేజ్ ఫ్రాంచైజ్ అవకాశాలను అందిస్తోంది. ఇప్పటికే ఉన్న ఫార్మసీ యజమానులు తమ దుకాణాలను మెడ్‌ప్లస్ ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌లుగా మార్చుకోవచ్చు బలమైన బ్రాండ్ గుర్తింపు అధిక లాభదాయకత నుండి ప్రయోజనం పొందవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమం లోకరీంనగర్ ఆపరేషన్స్ మేనేజర్ నారు శ్రీనివాసులు,టిజి మార్కెటింగ్ మేనేజర్ తంగెళ్ల కిరణ్, కరీంనగర్ ఆపరేషన్స్ సూపర్‌వైజర్ భూపెల్లి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## వాంతులు - విరోచనాల ఉధృతి: దమ్మపేటలో పారిశుధ్యం పై జనసేన తీవ్ర విమర్శలు

**-ప్రజలు అవస్థలు పడుతున్న పట్టింపు ఏది : షేక్ రహీం.**

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 25

దమ్మపేట మండల కేంద్రంలో ప్రజలు ఇటీవల తరచూ వాంతులు విరోచనాలు స్వల్ప జ్వరలక్షణలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈనేపధ్యంలో దమ్మపేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం తీవ్రంగా స్పందించారు మండల కేంద్రంలో పారిశుధ్యం పడకేసిందని మంచినీటి కలుషితం కారణంగానే ప్రజలు



అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆరోపించారు.మండల కేంద్రంలో ప్రజలు గత 15 రోజులుగా వాంతులు, విరోచనాలు,జ్వరంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని స్పందించాల్సిన శాఖల అధికారులు నిమ్మకునీరేత్తనట్టు వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు.తక్షణమే అధికారులు స్పందించి మంచినీటి ట్యాంకులు పరిశీలించి మంచినీటి శాంపిల్స్ పరీక్షలు నిర్వహించాలని అలానే మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని సూచించారు అదే విధంగా మేజర్ పంచాయతీ అయినప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా పారిశుధ్య నిర్వహణలో పూర్తిగా వెనకబడిపోయిందని ,రహదారుల వెంట ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని తీవ్ర స్వరంతో ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకుపోయి అవినీతి గత కొంతకాలంగా దమ్మపేట మేజర్ పంచాయతీ కార్యాలయం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు ఇంటి నెంబర్ ,మరియు మ్యుటేషన్ ,పన్నుల పేరుతో కొందరు ముఠాగా ఏర్పడి దోచుకుంటున్నట్టు సంచలన ఆరోపణలు చేశారు గత మూడేళ్లుగా పంచాయతీ కార్యాలయ లావాదేవీలు , కార్యకలాపాలపై సిఐడి కి అప్పగించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు..

## విద్యార్థుల వణుకు చూసి కదిలిన రసమయి దుప్పట్ల పంపిణీ

ఇల్లంతకుంట నవంబర్ 25 తెలంగాణ పత్రిక



చలి తీవ్రత పెరిగిపోతుండగా హాస్టళ్లలో దుప్పట్లు లేక విద్యార్థులు గజగజ వణుకుతున్న దుస్థితి రసమయి బాలకిషన్‌ను కదిలించింది. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట, గాలిపల్లి ప్రభుత్వ బీసీ-ఎస్సీ హాస్టళ్లలో పేద విద్యార్థిని-విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ స్థానిక నేతలతో కలిసి విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ హాస్టళ్లలో నెలలు గడిచినా దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని తీవ్రంగా విమర్శించారు. చలిలో విద్యార్థులు చల్లటి నీళ్లతో స్నానం చేస్తూ వణుకుతున్నారని, పలు హాస్టళ్లలో విద్యార్థులు నేలపైనే పడుకోవడం వల్ల పాముకాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన

– ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్

ముధోల్:25నవంబర్(తెలంగాణ పత్రిక):



రోడ్డు భద్రతపై నిర్మల్ పోలీసులు.. మీ పోలీసులు లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన ఉండాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లో జాతీయ రహదారిపై వాహనదారులకు, ఆశ్రమ పాఠశాల ఎన్ఎన్ సీ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల జాగ్రత్తలపై తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై,ఎన్ సీసీ విద్యార్థులు రహదారీ పై ప్రయాణిస్తున్న వాహనదారులతో మాట్లాడి, భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఇతరుల డ్రైవింగ్ నిర్లక్ష్యంతో సంభవించే ప్రమాదాల నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో అనే అంశంపై తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ం

## ఇందిరమ్మ చీరల పంపిణీ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)




చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు గ్రూపుల నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమ కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు మహిళలు ఆర్థికంగా సాధించేందుకు వడ్డీ లేని రుణాలు సబ్సిడీ పథకాలు చాలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ వివో రమేష్ కాంగ్రెస్ నాయకులు గుడ్డ (బిక్షపతి.) ప్రభాకర్ చారి.గ్రామరూపుల అధ్యక్షుడు రూపుల నరసింహులు జాయింట్ సెక్రెటరీ పోచయ్య గ్రామస్తులు ఆర్పియం రాములు. స్వామి. తదితరులు పాల్గొన్నారు

## ఈజీఎస్ పనులపై గ్రామ సభలు పూర్తయ్యాయి :ఏపీఓ రవీందర్

జన్నారం మండల ప్రతినిధి నవంబర్25(తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ఈజీఎస్ పనులపై గ్రామ సభలు పూర్తయ్యాయని ఈజీఎస్ ఏపీఓ రవీందర్ తెలిపారు. మంగళవారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఉపాధిని కల్పించేందుకు ఈజీఎస్ పనులపై 20 రోజులపాటు గ్రామసభలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పనులను గుర్తించి కూలీలకు జాబ్ కార్డులు జారీ చేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఎం ఉద్యమాలు: కే.లింగన్న

జన్నారం మండల ప్రతినిధి నవంబర్25(తెలంగాణ పత్రిక)



ప్రజా సమస్యలపై సీపీఎం ఉద్యమాలు చేస్తుందని సీపీఎం జన్నారం మండల కార్యదర్శి కే.లింగన్న అన్నారు. మంగళవారం జన్నారంలోని సుందరయ్య నగర్ లో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై సీపీఎం నాయకులు చర్చించారు. గత ఎన్నికల సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామీలు ఇచ్చి మర్చిపోయారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కే అబ్దుల్లా, కామ్రేడ్ అంబటి లక్ష్మణ్, ఒడిపెల్లి ప్రమీల, సిడం భీంభాయ్, ఇందన్ పల్లి సత్తవ్వ, పోతు పద్మ, రాథోడ్ సుమన్ బాయ్, కోరుట్ల యశోద, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడ పోటీల్లో ఆదర్శ పాఠశాల గుండాల విద్యార్థి ప్రతిభ

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్టోబర్ 25 నుండి 27 వరకు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో అండర్ 19 వాలీబాల్ విభాగంలో గుండాల ఆదర్శ పాఠశాల కు చెందిన కొర్న సాత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరిచి అతని ఆట తీరును గుర్తించిన క్రీడా నిర్వాహకులు జాతీయ స్థాయి టోర్నమెంట్ కి ఎంపిక చేశారు. ఈనెల 13వ తేదీ నుండి 17 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్సింగాపూర్ లో జరిగిన జాతీయస్థాయి అండర్ 19 బాలుర వాలీబాల్ క్రీడల్లో పాల్గొని ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థి సాత్విక్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి. మహేష్ లను పాఠశాల ప్రిన్సిపల్ జి. రాము, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆదివాసి బిడ్డకు ఓయూ డాక్టరేట్ అవార్డు

–ఆడవి బిడ్డ ఆదివాసి విద్యార్థి ఉద్యమ నేత సాగబోయిన పాపారావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 25 తెలంగాణ పత్రిక

అడవి బిడ్డ ఆదివాసీ విద్యార్థి ఉద్యమ నేత సాగబోయిన పాపారావుకు ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగ అధిపతి ప్రొఫెసర్ పి విష్ణుదేవ్ పర్యవేక్షణలో "ఉప ప్రణాళిక గిరిజన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏ భద్రాచలం యొక్క సామాజిక శాస్త్ర అధ్యయనం" అనే అంశంపై అధ్యయనం చేసిన పరిశోధన పత్రాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించిన సందర్భంగా డాక్టర్ సాగబోయిన పాపారావు మాట్లాడుతూ100 సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో మొట్టమొదటి ఆదివాసి పీహెచ్డీ అవార్డు అందుకోవడం పట్ల సోషియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆచార్యులు ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్ భీనవేని డాక్టర్ పరంధాములు డాక్టర్ సోమేశ్వర్ అభినందనలు తెలిపారు మారుమూల ఆదివాసి గూడెంలో నిరుపేద కుటుంబంలో జన్మించి పచ్చని అడవిలో వడి వడి అడుగులు వేస్తూ ఆకుల పై అక్షరాలు నేర్చుకుని ప్రాథమిక విద్య ప్రభుత్వ పాఠశాలలో హైస్కూలు విద్య ఆశ్రమ పాఠశాలలో పూర్తి చేసే క్రమంలో అనేక సమస్యలను సవాళ్లను అధిగమించేందుకు హైదరాబాద్ పట్టణానికి వచ్చి పార్ట్ టైం ఉద్యోగం పాల ప్యాకెట్లు డెలివరీ బాయ్ టెలిఫోన్ బూత్ లో పనిచేస్తూ వచ్చిన పాకెట్ మనీతో చదువులను కొనసాగిస్తూ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి ఉద్యమంలో అడుగుపెట్టి అధ్యయనం పోరాటం అనే



నినాదం నిరంతరం కొనసాగిస్తూ జర్నలిస్టుగా జర్నీ చేస్తూనే ఆదివాసిగాపుట్టినందుకు గిరిజనుల అభివృద్ధి అనే అంశంపై అధ్యయనం చేసి తొలి ఆదివాసి డాక్టరేట్ పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అక్షరాలు నేర్పిన ఆది గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మార్గం చూపిన స్నేహితులకు జీవితాంతం రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు

## అశ్వారావుపేట నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ

–కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించడం జరిగిందిఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక ధర్మపేట నవంబర్ 25

దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ నందు ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతి అతిథిగా హాజరై మహిళలకు చెక్కులు అందజేశారు ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ వడ్డీలేని రుణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాలకు ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నియోజకవర్గంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి 60 కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు త్వరలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

–మొదటి పేజీ తరువాయి: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

## జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో గలాభా

–మొదటి పేజీ తరువాయి: కౌన్సిల్‌లో హుందాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు సూచించారు. మేయర్‌ను 'నువ్వు, నిన్ను, నీతో' అంటూ ఏకవచనంతో సంభోదించడం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో కొత్త వారికి మాట్లాడే అవకాశం ఇద్దామన్న మేయర్.. మాట్లాడే అవకాశం ఎవరికి ఇవ్వాలో మేయర్‌గా తానే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరికి మైక్ ఇవ్వాలో నాకు ఎవరూ చెప్పాల్సిన అవసం లేదన్నారు. ప్రజలు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని.. సభలో అందరూ హుందాగా నిమెలుగుతూ ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఎవరికి వారు స్వతహాగా మాట్లాడుతారని.. పక్క వాళ్లు డైరెక్షన్లు ఇవ్వడం మానుకోవాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లతో మేయర్ ఎంత గౌరవంగా వ్యవహరిస్తారో.. కార్పొరేటర్లు కూడా అంతే గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.కౌన్సిల్ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ మధ్య మాటల యుద్ధం నడించింది. మేయర్ కుర్చీకి గౌరవాన్ని ఎలా ఆశిస్తున్నారో.. కార్పొరేటర్లకు కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని హేమ విజ్ఞప్తి చేశారు. గతంలో ఆఫ్టాల్ర్ కార్పొరేటర్లు అని మేయర్ సంభోదించారంటూ హేమ గుర్తు చేశారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

–మొదటి పేజీ తరువాయి: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో రోడ్డు మరమ్మతులు ప్రారంభం-ప్రయాణికులకు ఊరట

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 25:**

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రోడ్డు పరిస్థితి తీవ్రంగా దెబ్బ తినడంతో ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంగళవారం రోడ్డు తాత్కాలిక మరమ్మతుల పనులు చేపట్టినట్లు ఆర్టీసీ కంట్రోలర్ ఎస్. రాములు తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా గుంతలు పెరగడంతో బస్సులు లోపలకు వెళ్లడం కష్టసాధ్యమైపోయింది. గుంతల రోడ్డు కారణంగా బస్సులు ఎడతెగని సమస్యలు ఎదుర్కొన్నాయి. ప్రయాణికులు బస్సులో ఎక్కడం-దిగడం సమయంలో ప్రమాద భీతికి గురయ్యారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వనపర్తి డిఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారని రాములు తెలిపారు. ఆర్టీసీ డిప్యూటీ



ఇంజనీర్ ప్రసాద్ పర్యవేక్షణలో గుత్తేదారుడి సహకారంతో జెసిబి యంత్రాల ద్వారా గుంతలను నింపి కంకర మట్టి పోసి రోడ్డు ఉపరితలాన్ని చదును చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో శాశ్వత రహదారి పనులు చేపట్టనున్నట్లు, సంబంధిత పనులకు నిధులు ఇప్పటికే మంజూరైనట్లు అధికారులు వెల్లడించారు. అప్పటివరకు తాత్కాలిక మరమ్మతుల ద్వారా సమస్యను కొంతమేర తగ్గించామని తెలియజేశారు. రోడ్డు సరిచేయడంతో ప్రయాణికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే సమస్య పూర్తిగా తీరు లేదు మట్టి మరమ్మతులకు మాత్రమే పరిమితమైన ఈ పనులు వర్షంలో పెద్దగా ఉపయోగం ఇవ్వడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెబ్బేరు బస్టాండ్‌లో 10నిమిషాల వాన పడినా రోడ్డు పూర్తిగా బురదమయమై పాదరక్షకాలు నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది. వానొస్తే తడిసే, గాలి వీచితే దుమ్ము విచ్చే పరిస్థితి నెలకొని, రద్దీ సమయంలో ప్రజలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు నిజమైన పరిష్కారం శాశ్వత రోడ్డు నిర్మాణమేనని, ప్రభుత్వం దీనిపై వేగంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పెబ్బేరు బస్టాండ్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో పనులు చేపట్టకపోతే సమస్యలు తిరుగుతూనే ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు.

# మహిళల అభ్యున్నతికై సోదరుడిలా తోడుంటా

- ఎమ్మెల్యే రామారావు పటేల్
- లోకేశ్వరంలో మహిళా ఇందిరా శక్తి చీరల పంపిణీ
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**లోకేశ్వరం నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక):**

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వారి అభ్యున్నతికై తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమనికి మంగళవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేశారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రతి మహిళకు చీరలు అందేలా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం వట్టోలి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుండి 20 లక్షల





రూపాయల నిధులు మంజూరు కావటంతో పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 10 లక్షల నిధులతో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి సైతం భూమి పూజ చేసారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వాస్తాపూర్ గ్రామంలో 12లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణనికి ఎమ్మెల్యే రామారావు పటేల్ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో అంగారి రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు బొడికే సాయన్న, సీనియర్ నాయకులు మెండె శ్రీధర్, చిన్నారావు,సుదర్శన్ రెడ్డి,కపిల్, జైసాగర్ రావు, మేకల సాయందర్,తోకల సరస్వతి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన: డిఎంహెచ్ఓ

- హాజరు పట్టిక పరిశీలించి విచారణ చేయడం జరిగింది

**భిక్కనూరు, నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక )**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్చార్జ్ డిప్యూటీ డిఎంహెచ్వో వైద్యాధికారి విజయ మహాలక్ష్మి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని హాజరు పట్టికను పరిశీలించి, సిబ్బంది సమయానికి వస్తున్నారా లేదా అని చూశారు.అందరూ సమయ పాలన పాటించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. అనంతరం వార్డు, ఫార్మసీని సందర్శించి ఫార్మసీలో ఎక్స్పైర్ అయిన ట్రాక్స్ ఉన్నాయో అని తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ లో ఎంతమంది ఉన్నారు, ప్రతి నెల ఎంత మంది



గర్భిణి స్త్రీలు డెలివరీ అయ్యారు, డెలివరీ అయిన వాళ్ళు ఎంతమంది అని అడిగి మరియు పురుషుల వ్యాసేటామీ కొరకు ఎంతమంది ముందుకు వచ్చారు, వారి వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. మరియు ఎన్సీడీ ప్రోగ్రాంలో 30 సంవత్సరాలు పైబడి బి పి, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను, వారికి అందిన మందుల వివరాలు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈరోజు అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలను వైద్యాధికారి దివ్య పరిశీలించారు. అలాగే 7ఉపకేంద్రాలలో నిర్వహించబడుతున్న అవగాహన సదస్సులు మరియు వైద్య కార్యక్రమాలను గురించి వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించాడు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివ్య మరియు దోమకొండ క్లస్టర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పూజ, సూపర్వైజర్ సువర్ణ, టెక్నీషియన్ నర్సింగ్, సతీష్, యాదమ్మ ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**భిక్కనూరు, నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక )**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో, మహిళా సంఘాలకు, మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1100 కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాల కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు, దీంట్లో నుంచి కామారెడ్డి జిల్లాలో 10 కోట్ల 94 లక్ష రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయబడ్డాయని తెలిపారు, అయితే గత పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ విధంగా ఎప్పుడైనా వడ్డీ లేని రుణాలు ఇచ్చారా అని మహిళలను ప్రశ్నించారు, అంతేకాకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం డిగ్రీలు, పీజీలు, చేసిన మహిళలకు ఒక్క



ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ పీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 80 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు, కానీ టిఆర్ఎస్ పాలనలో 50 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేని పరిస్థితి అన్నారు, అంతేకాకుండా మహిళలను కోటీశ్వరులను చేయాల న్న లక్ష్యంతో పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్‌లు నిర్వహణ వంటి బాధ్యతలను వారికి అప్పగించడం జరిగింద న్నారు, ఈ విధంగా తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత నిస్తూ ముందుకెళుతుందన్నారు, అంతేకాకుండా 22 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు, రైతు భరోసా ఇస్తున్నమన్నారు, ఇది గిట్టని ప్రతిపక్షాలు ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపరి భీమ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మాజీ సర్పంచులు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిరం పర్వదినం సందర్భంగా షిరిడి సాయి ఆలయంలో ద్వజారోహణ

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 25:**

పెబ్బేరు అయోధ్యలో రామ మందిరం పూర్తయిన సందర్భంగా అయోధ్యదేవాలయంలో ధ్వజారోహణం చేయడం శుభ పరిమాణం స్వాగతిస్తూ అందులో భాగంగా మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణ చేసిన అనంతరం షిరిడి సాయి సేవా సమితి సభ్యులు పెబ్బేర్ లోని శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ధ్వజారోహణం చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ నవంబర్ 25 తేదీని పురస్కరించుకొని ద్వజారోహణం చేయడం జరుగుతుందనీ వారు తెలిపారు. అయోధ్యలో రామ మందిరం పూర్తి చేసుకుని ధ్వజారోహణం చేసుకున్న పర్వదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలోని ప్రజలందరూ తమ తమ ఇళ్లపై కాషాయ జెండాను ఎగరవేయాలని వారు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో షిరిడి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనరల్ స్థానాల్లో బీసీల సత్తా చాటుతాం



**ముధోల్:25నవంబర్(తెలంగాణ పత్రిక)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పడంపై బీసీ జేఏసీ కార్యవర్గ సభ్యులు మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల బిసి జేఏసీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట చెప్పి అన్యాయం చేసిందని అన్నారు. ఈసారి జనరల్ స్థానాలు బీసీలు పోటీ చేసి బీసీలను గెలిపించుకొని బీసీల సత్తా ఏమిటోనని చూపిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో ముధోల్ తాలూకా జేఏసీ నాయకులు రోళ్ల రమేష్, మండల అధ్యక్షులు బోయి డి అనిల్ ,ఉపాధ్యక్షులు సాపెవార్ కిష్టయ్య ,ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్, బీసీ ముధోల్ అధ్యక్షులు వెంకటేష్, విడిసి అధ్యక్షులు విట్టల్, నారాయణ, దశరథ్, పోతన్న యాదవ్ ,రోళ్ల బాలాజీ,టి.రమేష్,జీవన్, పొలాస సుధాకర్ ,హన్మాండ్లు, పోశెట్టి,డి .సుదర్శన్ తో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ..



**లోకేశ్వరం నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా 'ఇందిరా మహిళా శక్తి' పేరిట రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం లోకేశ్వరం మండలం పిప్రి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సీసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వయం సహాయక సంఘాల సభ్యులకే కాకుండా 18 సంవత్సరాలు నిండిన మహిళా సంఘాలలో లేని ప్రతి మహిళకు కూడా ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, శ్రీరామ సంఘం అధ్యక్షురాలు ఎల్. రాధ, వెంకటేశ్వర సంఘం అధ్యక్షురాలు రావుల కమలా, వివోఏలు టి. లావణ్య, బి. లక్ష్మి, మాజీ సర్పంచ్ ముత్తవ్వ సాయన్న, మాజీ ఎంపిటిసి మగ్గిడి రాణి అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి





**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 25 తెలంగాణ పత్రిక**

ప్లాస్టిక్ పర్యావరణ పరిరక్షణ విద్యార్థులను శాస్త్ర సాంకేతి పెద్దనాన్న పెంపొందించడంతో పాటు వ్యర్థాలను సంపదగా మార్చే విధానాలను తెలియజేయడం ఎంతో ఉపయోగకరమని రామచంద్రపురం పట్టణం జ్యోతి నగర్‌లోని సెయింట్ ఆర్నాల్డ్ హై స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేస్ట్ టు హెల్త్ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ముఖ్య అతిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధానంగా విద్యార్థులు రీసైకిల్ చేసిన వస్తువులు పర్యావరణ పరిరక్షణపై ట్రాఫిక్ అవగాహన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథిగా చేతుల మీదుగా బహుమతులను అందించారు. పాఠశాల నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ముల్కనూర్ డైరీ సీనియర్ ఏజెంట్ మృతి



హుజురాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)

ములుకనూరు డెయిరి జమ్మికుంట సీనియర్ ఏజంట్ అయిత రమేష్ అకాల మరణం చెందినారు.వారి కుటుంబాన్ని ముల్కనూర్ డైరీ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుం బాన్ని పరామర్శించండం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మార్కటింగ్ చీప్ శ్రీ రుద్ర ప్రసాద్, మేనేజర్స్ మాధవ రెడ్డి ,అశోక్, విగ్నేష్ రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి

- డి ఐ ఈ ఓ రాందాస్

వాంకిడి,నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఐఈఓ రాందాస్ ఎస్సై దుర్గం మహేందర్ హాజరయ్యారు. కొత్తగా చేరిన విద్యార్థులను స్వాగతిస్తూ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని క్రమ శిక్షణ, బాధ్యత, మానవీయ విలువలు ఉన్నవారే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని చెప్పారు. అధ్యా



పకులను గురువులుగా మాత్రమే కాకుండా మార్గ దర్శకులుగా చూడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు కళాశాల వేదికను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలనివారు సూచించారు. కళాశాల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని డిఐఈఓ అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండి క్రమ శిక్షణతో ముందుకు సాగాలని లక్ష్యసాధనే విద్యార్థి జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని సరికొత్త అవకాశాలను వినియోగించుకుని ప్రతిభను రుజువు చేసుకోవాలని ఎస్సై మహేందర్ పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కళాశాల సిబ్బందితోపాటు డి ఐ ఈ ఓ రాందాస్ ఎస్సై దుర్గం మహేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. వేడుకలో దుర్గం కిరణ్, శ్రీధర్ తిరుపతి అధ్యాపకులు,కళాశాల బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు డివిజన్ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 25 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఈరోజు జరిగిన GHMC కౌన్సిల్ మీటింగ్‌లో 113వ డివిజన్ పటాన్చెరు బీఆర్ఎస్ పార్టీల కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పటాన్చెరు డివిజన్ పరిధిలో పెరుగుతున్న స్థానిక సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. పటాన్చెరు డివిజన్ గతంతో పోల్చితే బహుళంగా విస్తరించిందని, కొత్తగా వెలిసిన కాలనీలు, అపార్ట్మెంట్లు, వెంచర్లు పెరుగుతోన్న నేపథ్యంలో పారిశుద్ధ్య సేవలపై భారీ ఒత్తిడి పడుతోందని వివరించారు. కాలనీల పెరుగుదలకు అనుగుణంగా GHMC పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్య పెరగకపోవడం వల్ల చెత్త తొలగింపు, మురికినీటి కాలువల పూడికతీత వంటి ప్రాథమిక పనులు సకాలంలో జరగడం లేదని ఆయన పేర్కొన్నారు.



సిబ్బంది కొరతను తక్షణమే తీర్చాలని, కొత్త పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ మేయర్‌ను కోరారు. రోడ్ల స్వీపింగ్ మెషిన్లు గతంలో సమర్థవంతంగా పనిచేసేవి కానీ ఇప్పుడు అవి నిలిచిపోయినట్లు పేర్కొంటూ, హైదరాబాద్ GHMCదేశంలోని అతిపెద్ద మున్సిపల్ సంస్థల్లో ఒకటి అయినప్పటికీ, పటాన్చెరుకు చెందాల్సిన అభివృద్ధి నిధులు కనీస మౌలిక సదుపాయాలకూ



వినియోగించడం లేదని ప్రశ్నించారు. అస్సాం లాంటి చిన్న రాష్ట్రం కూడా అత్యుత్తమ పారిశుద్ధ్య వ్యవస్థను అమలు చేస్తూ శుభ్రమైన రహదారులను చూపు తుండగా, వేలకోట్ల ఆదాయం దక్కించుకునే GHMC మాత్రం మౌలిక మిషనరీ మరియు పారిశుద్ధ్య కార్మికుల నియామకంలో వెనుకబడటంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## వికలాంగులకు సొంత ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ

- పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి టౌన్, నవంబర్ 25, ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి మండల లంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ప్రేమలత వికలాంగురాలకు చంద్రన్న భరోసా ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ల పంపిణీ చేయడం జరిగింది,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,చిన్న మల్లారెడ్డి మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, హనుమాన్ల గంగయ్య, రాము కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి,చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత సాయిబాబా, శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, రవి పటేల్, రంగ రమేష్, నవీన్,యూత్ నాయకులు,ఆబిద్,ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, శ్రీకాంత్, హైమద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పై బీజేపీ నాయకులు, ఐకెపి సిబ్బంది మధ్య వాగ్వివాదం



ముధోల్: 25 నవంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్‌లో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఐకెపి సిబ్బంది మధ్య ప్రోటోకాల్ రగడ వాగ్వివాదానికి దారి తీసింది.చీరల పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్సీ దండే విఠల్ ఫోటోను వాడి బీజేపీ ఎమ్మెల్సీలైన అంజి రెడ్డి, మల్క కొమురయ్య ఫోటోలు ఎందుకు వాడలేదని బీజేపీ నాయకులు సతీష్ రెడ్డి, సప్పటోల్ల పోతన్న ఐకెపి అధికారులను ప్రశ్నించారు. ప్రోటోకాల్ పాటించకపోవడం నిబంధనలను ఉల్లంఘించినట్లేనని వాపోయారు. అధికారులకు ఇలాంటి చర్యలకు పాల్పడితే తాము ఊరుకోబోమని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో ఇలాంటి చర్యలు పునరావృతం అయితే నిశ్శబ్దంగా కూర్చోమని సూచించారు.

## ప్రత్యేకంగా కళాకారులను సన్మానించిన కలెక్టర్, ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 25 నవంబర్ 2025

మంగళవారం రోజు పెబ్బేరు మండలం లోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ చీరల పంపకం కార్యక్రమానికి వచ్చిన జిల్లా సాంస్కృతిక సారధి బృందాన్ని కార్యక్రమంలో వారి యొక్క కళా ప్రదర్శన ద్వారా ప్రజలను ఆకట్టుకోవడం జరిగింది. అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరంగా తెలియజేసినందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నిత్యం చైతన్య పరుస్తూ తమ యొక్క ఆటపాటల కళా ప్రదర్శనల ద్వారా వివరిస్తున్నందుకు ప్రత్యేకంగా జిల్లా సాంస్కృతిక సారథి బృందాన్ని ప్రశంసిస్తూ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, డి పి ఆర్ ఓ సీతారాం నాయక్ మరియు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి సారధి కళాబృందం టీమ్ లీడర్ ఎన్ సువర్ణ, గుడిసె శివలింగం, ఎస్ శ్రీనివాసులు, దప్పు నరసింహ, డి కృష్ణయ్య, శ్రీదేవి, మల్లెపు రాధాని అభినందిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది.

## ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తా

- పుట్టి పెరిగిన ఊరు పై మామ కారం తో ప్రజాసేవ కార్యక్రమాలు
- హైదరాబాదు నగరంలో ఉన్న సొంత ఊరిలో పేద ప్రజలపై ఆప్యాయత అనురాగాలు
- ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచి పదవికి పోటీ
- ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ప్రముఖ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్.....నల్లగట్టు శ్రీరంగం

(తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాకరవాయి గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజా క్షేత్రంలో ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తానని గత 20 సంవత్సరాలుగా హైదరాబాదు నగరంలో స్థిరపడి సొంత గ్రామానికి ఏదో విధంగా సహాయ సహకారాలు అందిస్తూపేద ప్రజలను ఆదుకుంటూ వస్తున్న కాకరవాయి గ్రామానికి చెందిన నల్లగట్టు శ్రీరంగం వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం కాకరవాయి గ్రామంలో నల్లగట్టు వెంకటయ్య ఈదమ్మ దంపతులకు ముగ్గురు సంతానంలో రెండో కుమారుడు నల్లగడ్డ



శ్రీరంగం విద్యాభ్యాసం కాకరవాయి ప్రైమరీ, హైస్కూల్లో 9వ తరగతి పూర్తి చేసి పదవ తరగతి సుబ్లేడ్ హాస్టల్లో ఉంటూ పదోతరగతి పూర్తి చేసి అనంతరం ఇంటర్మీడియట్ పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిచేసి పాల్వంచలో పాలిటెక్నిక్ హైదరాబాద్ఉస్మానియా యూనివర్సిటీ లో బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాదు నగరంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్గా పని చేస్తున్నారు. సుమారు 20సంవత్సరాలు ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహించి ఆర్థికంగా స్థిరపడి కన్న తల్లిదండ్రులకు పెరిగిన గ్రామానికి ఏదో విధంగా సహాయ సహకారాలు అందించాలని లక్ష్యంతో నల్లగట్టు శ్రీరంగం కాకరవాయి ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధిగా సేవల ందించాలని భావిస్తున్నట్లు స్థానిక ప్రజలు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సర్పంచుల రిజర్వేషన్లు ప్రకటించడంతో గ్రామంలో రాజకీయ వేడి స్థాయికి చేరింది కాకరవాయి గ్రామపంచాయతీ జనరల్ అవడంతో సర్పంచి పోటీలో ఉండే ఆశావాహులు పలు పార్టీల నాయకులతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం ఇంతలోనే నల్లగట్టు శ్రీరంగం పోటీ చేస్తున్నట్లు పలువురు మాట్లాడుకోవడం గ్రామంలో చర్చగా మారింది. గ్రామంలో పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా స్నేహభావంతో పలకరించి నలగట్టు శ్రీరంగం పోటీలు ఉంటే గ్రామ పంచాయతీ లో గెలుపు నల్లేరు మీద నడకే అని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## ఏటూరునాగారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయక నిధి (సీయం అర్ ఫ్)చెక్కులను పంపిణీ చేసిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక ఎటూరునా గారం, నవంబర్ 25,జిల్లా బ్యూరో, ములుగు జిల్లా

రాష్ట్రపంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు,మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో.లబ్ధిదారులు వివరాలు: 1. గడ్డం సరిత -80,000/-, 2. చింత మోహన్ రావు -20000/-, 3. ఆకుల ఈశ్వరమ్మ -67500/-, 4. కుమ్మరి అంజలి 25500/-, 5. జమండ్ల మల్లయ్య -136000/-, మొత్తం 3,29,000/- రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,అర్ టి ఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల



దేవేందర్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్, పడిదాల హన్మంత్, నగవత్ కిరణ్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, మామిడి రాంబాబు, నగవత్ కిరణ్, ముజామిల్, పాగ నాగరాజు,కుక్కల రాములు, ఎండీ అక్బర్, గంపల శివకుమార్, కొండగొర్ల నర్సింహు లు, చంటి, వావిలాల సుదర్శన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్‌లో కొత్త UGD పైప్‌లైన్‌లకు రూ.2.5 కోట్ల ప్రతిపాదనలు

**– జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 25 తెలంగాణ పత్రిక

భారతి నగర్ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈరోజు హెచ్.ఎం.డబ్ల్యూ.యస్.ఎస్.బి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. డివిజన్‌లో నివాసితులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను వివరించి, పరిష్కారానికి సంబంధించి వివిధ ప్రతిపాదనలు సమర్పించారు. సింధు ఆదర్శ్ రెడ్డి LIG కాలనీ, MAC సొసైటీ, ఫెన్సింగ్ ఏరియా, PHC - ఆర్‌సీపురం



ప్రాంతాల్లో కొత్త UGD పైప్‌లైన్‌ల కోసం సుమారు రూ.2.5 కోట్ల విలువైన పనుల ప్రతిపాదనలు ఎండీకి అందజేశారు.ఈ నేపథ్యంలో అశోక్ రెడ్డి ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, వెంటనే డైరెక్టర్ శ్రీధర్ను సైట్‌లను పరిశీలించేందుకు, అవసరమైన శంక్షన్‌లు మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించేందుకు ఆదేశించినట్లు సమాచారం. ప్రత్యేకించి MAC సొసైటీలో నీటి కలుషణం సమస్య తీవ్రమైందని, సరైన అవుట్‌లెట్ లేకపోవడంతో మురుగు నిల్వ సమస్యలు ఎదురవుతున్నాయని కార్పొరేటర్ వివరించారు. ఈ ప్రాంతంలో కొత్త UGD లైన్ అత్యవసరమని ఆమె స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో MAC సొసైటీ జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్లు రామారావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల జీవన గమనం ప్రశ్నార్థకం

**– వ్యవసాయ రంగంలో కూలీలకు పని దొరకడం లేదు**

**– వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 చెల్లించాలి**

**– మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

(తెలంగాణ పత్రిక నవంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీల జీవనం ఎంతో ప్రశ్నార్థంగా ఉందని రాష్ట్రంలో 55% వ్యవసాయ భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో ఆధునీకరణ యంత్రాల వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయ కూలీలు పని దొరకక దుర్భర జీవితం గడుపుతున్నారని మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. మండల పరిధిలోని దమ్మాయి గూడెం పొట్లపల్లి శ్రీశైలం నగర్ వేదికగా జరిగిన ఏఐపికేఎంఎస్ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలను






ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో అధ్యక్ష వర్గం ఆర్ శివలింగం, ఎస్ వెంకటేశ్వర్లు, గంట శ్రీను,అధ్యక్షతనలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం వ్యవసాయం భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు పని పని దొరకపోవడం వ్యవసాయం యాంత్రికరణ పద్ధతిలో చేయడం ద్వారా కూలీలకు సంవత్సరం పొడుగునా పనులు దొరకట్లేదని ప్రభుత్వం వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12,000రూపాయల ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్గారంటీ అమలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తుందని ఆయన దుయ్యబెట్టారు. పాలక ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని లేనియెడల భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు బందెల వెంకయ్య, కమ్మకోమటి నాగేశ్వ రావు, కూసు అప్పారావు, తిమ్మిడి హనుమంతరావు, ఆరెపల వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటరెడ్డి, ఉన్నం నరేష్, కొల్లి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం నవంబర్ 25( తెలంగాణ పత్రిక ):

వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్ లో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి,అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయ సంఘాల సభ్యులకు 4 కోట్ల 43 వేల 782 రూపాయల వడ్డీ రుణాల చెక్కులు పంపిణీ



చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె.గురునాథ్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి,తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు...ప్రణవ్..

హుజురాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)

మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా,గ్రామీణ ప్రాంతాల్లోనీ మహిళ స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని,హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 3,952 లబ్ధిదారులకు 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసామని




హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళ అభివృద్ధి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గృహలక్ష్మి,మహాలక్ష్మి లాంటి అనేక పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టామని ఇప్పుడు వడ్డీ లేని రుణాల నిధులు మంజూరుతో మహిళలకు మరింత చేయూతనిచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారు.ఈ నిధుల మంజూరు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ,మహిళలు తమ వ్యాపారాలను,స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత విస్తరించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

# తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బి.బి. పాటిల్ ఏకగ్రీవ ఎన్నిక

జుక్కల్ ఆర్ సి (తెలంగాణ పత్రిక) నవంబర్ 25:

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గానికి చెందిన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం మద్నూర్ మాజీ సొసైటీ చైర్మన్ పండిత్ రావ్ పటేల్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ పండిత్ రావ్ పటేల్ చెప్పారు. బి.బి. పాటిల్ గారి ఎన్నికతో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యకలాపాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. క్రీడల అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖేడ్ మహారాజ్, నాగ్ నాథ్ దేశాయ్, నీలావర్ విఠోబా, బోగే సంగ్రామ్, సోమా ఈర్వంత్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎంపీ బి.బి. పాటిల్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సోయా కొనుగోలు కేంద్రాలు ప్రశ్నార్థకమేనా..? తూతూ మంత్రంగా ప్రారంభించి వదిలేశారు.

ముధోల్: 25 నవంబర్ (తెలంగాణ పత్రిక)

సోయా కొనుగోలు కేంద్రాలను తూతు మంత్రంగా ప్రారంభించి ప్రశ్నార్థకంగా ఏర్పడిందని భారతీయ కిసాన్ సంగ్ మండల అధ్యక్షులు జంబుల సాయిప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేక రుల ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పంటలను పండించిన సోయా రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ఉన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక దళారులకు సోయా పంటను విక్ర యించి మోసపోతున్నారని మండిప డ్డారు. అక్టోబర్ నెలలో సోయా కొనుగోలు కేంద్రాల కోసం రైతు పాదయాత్ర చేసినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి టోకెన్లను ఇచ్చి కాలాన్ని వెల్లదీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సోయా పంటను రైతులు దళారులకు అమ్మి నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి సోయా కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత లేకుండా చూసి ఆదుకోవాలని కోరారు.



# గొర్ల కాపరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పిసిసి కార్యదర్శి



కామారెడ్డి టౌన్, నవంబర్ 25 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి చెందిన గొర్రెల కాపరి సుధాకర్ చనిపోగా 20వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ బాధ్యత కుటుంబానికి చదువుకోడానికి పిల్లలకు నా వంతు సహాయ సహకారాలు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య,నిమ్మ విజయ్ రెడ్డి, వీరన్న పటేల్, తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్, పిడుగు మమత సాయిబాబా, శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్,రంగ రమేష్, నవీన్, యూత్ నాయకులు,ఆబిద్,ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, గౌస్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం



వేములవాడ, నవంబర్, 25, తెలంగాణ పత్రిక.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో రాజ్యాంగ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆహ్వానించిన బహుజన సేన నాయకులు జింక శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం పై అవగాహన పెంచడం కోసం, దేశ ప్రజల అవసరాలు తీర్చే భారత రాజ్యాంగాన్ని దేశ దేశ ప్రజలందరూ చదవాలని, భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా ప్రజలు రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోలా రాజు, ప్రశాంత్, సాగర్, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నపం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 25 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వ విప్ వేమ నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అభ్యర్థించారు. డివిజన్‌ను అభివృద్ధి ప్రాధాన్యంలో ముందుకు తీసుకెళ్ల డానికి అవసరమైన ప్రాజెక్టులు, మౌలిక వసతుల నిధులపై ఆయన ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా రామచంద్ర పురం నాయకులు శశికళ యాదవ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 25:

అమీర్ పేట ప్రాంతంలోని ఎల్లారెడ్డిగూడ సాయి మణికంఠ నిలయంలో గురుస్వామి గొంటి శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో 25వ మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ప్రముఖ నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి శ్రద్ధాభక్తులతో మాలాధారణ చేసిన స్వాములకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ సునిత రెడ్డి

- వనపర్తి జిల్లా శాంతి అభివృద్ధి లక్ష్యంగా పరస్పర సమన్వయం
- శాంతి భద్రతల పై కీలక చర్చలు-ఎస్పీ కలెక్టర్ సమావేశం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 25:

వనపర్తి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సునిత రెడ్డిని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా జిల్లా శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించుకున్నారు. రెవెన్యూ, పోలీసు విభాగాల పరస్పర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఇద్దరు అధికారులు నిర్ణయించారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపు, యువతలో చట్ట అవగాహన కార్యక్రమాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వేగవంతమైన స్పందనకు కట్టుబడి పనిచేస్తామని నూతన ఎస్పీ తెలిపారు. జిల్లా శాంతి, అభివృద్ధి లక్ష్యంగా అధికార వ్యవస్థ కలిసి పనిచేయనుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు.ం

## ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరుతుంది

- నియోజకవర్గంలో పలు గ్రామాలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 25:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో పాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత తొ కలిసి ప్రారంభించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి చీరలను లబ్ధిదారులకు చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. ప్రజా పాలనలో అనేక సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేస్తూ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చీరల పంపిణీ ద్వారా మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిరూపించామన్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం చీరలు అంట గట్టారని, కానీ మా ప్రభుత్వం లో నాణ్యమైన చీరలు మహిళలకు మెచ్చిన చీరలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు.. గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన, నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి

- నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఐ ఎఫ్ టి యు, నాయకులు

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బంగ్లోస్ ఏరియాలో నల్ల జండాలతో బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. అనంతరం ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎస్ సంజీవ్‌లు పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కరోనా సమయాలు తీసుకొచ్చిన సవరణల పేరుతో నేడు నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికుల హక్కులను పని దినాలను పని భద్రతను సమయపాలన ఇలాంటివి ఎన్నో హక్కులను కాలరాస్తూ ఈ చట్టాలు తీసుకొస్తున్నారని ఈ చట్టాలు మొత్తం కూడా కార్పొరేట్ శక్తులకు కాంట్రాక్టర్లకు ఉపయోగపడేవిగా ఉన్నాయని వారి విమర్శించారు. నేడు వస్తున్న పరిస్థితుల్లో కార్పొరేట్ శక్తులు కార్పొరేట్ కంపెనీలు బడా కంపెనీలకు పెట్టుబడిదారులకు యూనియన్లు అడ్డుగా ఉన్నాయని ఆ యూనియన్లను లేకుండా చేయడం కోసమే ఈ నల్ల చట్టాలను తీసుకొస్తున్నారని తక్షణమే కార్మికులని ప్రమాదంలోకి నెట్టే కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు రాధా, నిర్మల, కృష్ణ, రామకృష్ణ,నరసింహ,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) నవంబర్ 25



ఈ సందర్భంగా మంత్రి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని ఋణాలు విడుదల చేయగా జగిత్యాల జిల్లాలో 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో 11,825 స్వయం సహాయక సంఘాలకు 10.69 కోట్లు వడ్డీ లేని ఋణాలు విడుదల అయ్యాయని తెలిపారు. మహిళలను ఆర్థికంగా, అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సంధర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పథకం ప్రారంభించి అందిస్తున్న చీరల రంగు,డిజైన్లు చాలా బాగున్నాయని మహిళలు తెలపడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న అర్హులైన లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుంది.జిల్లాలో ఇప్పటివరకు 10853 ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు.ప్రజా పాలనలో కానీ,ఆన్లైన్ లో కానీ, నేరుగా నాకు గాని, జిల్లా కలెక్టర్ కు గానీ దరఖాస్తులు ఇచ్చిన వారిలో అర్హులను ఎంపిక చేసి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలని, మహిళలు అన్నిరంగా ల్లో రాణించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం చారన్నారు. ప్రజా ప్రభుత్వం లో మహాలక్ష్మి పథకం, ఉచిత కరెంటు, 500 రూపాయలకు సిలిండర్,రేషన్ కార్డులు, 6 కిలోల సన్న బియ్యం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరుల ను చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వడ్డీ లేని రుణాల పంపిణీ గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం అందజేస్తాం

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):



నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణంతో నష్టపోయిన నిర్వాసితులకు పూర్తి స్థాయి పరిహారం అందజేస్తామని ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం గంగాధర రైతు వేదికలో మంగపేట గ్రామానికి చెందిన నిర్వాసితులకు పరిహారం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నారాయణపూర్ రిజర్వాయర్ పనులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి కాలంలోనే సుమారు 70 శాతం పూర్తయ్యాయని గుర్తుచేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాసితులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఒక్క రూపాయి పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు.రిజర్వాయర్ నుంచి మట్టిని తీయడం లో కూడా ఎటువంటి పురోగతి సాధించలేదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో తాను నారాయణ పూర్ గ్రామాన్ని సందర్శించినప్పుడు నిర్వాసితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసిన ఎమ్మెల్యే, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకు నేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల దృష్టికి సమస్యను తీసుకెళ్లాడని తెలిపారు. వారి సహకారంతో రూ. 23.50 కోట్ల పరిహారం మంజూరయిందని వెల్లడించారు. రిజర్వాయర్ ప్రభావిత ప్రాంతాలైన మంగపేట, నారాయణపూర్, చర్లపల్లి, ఇస్తారిపల్లి గ్రామాల్లో నష్టం చవిచూసిన ప్రతి కుటుంబానికి పరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు.

# సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ను తొలగించాలి

- ఆయన మాకు వద్దంటూ రోడ్డు ఎక్కిన విద్యార్థులు..

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 25 :-



ఇచ్చోడ మండలంలోని స్థానిక జ్యోతి బాపూలే పాఠశాలలో నందు ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి మమ్మల్ని చంపేస్తానని అంటూ భయభ్రాతులకు గురిచేసాడని అయన మాకు వద్దు అంటూ ఇక నుండి బదిలీ చేయాలని మంగళవారం రోజున ఉదయం ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద విద్యార్థులందరూ రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో ట్రాఫిక్ జామ్ అవ్వడంతో విద్యార్థులంతా అకస్మాత్తుగా స్థానిక పోలీస్ స్టేషన్ వైపు వెళ్లి అక్కడ ముంగట గ్రౌండ్లో బైఠాయించారు. సిఐ బండారి రాజు బయటకు వచ్చి పిల్లలతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకుని ఉన్నతాధికారులకు తెలియజేసి మీకు పరిష్కమార్గం చూపిస్తానని పిల్లలకు నచ్చజెప్పి అక్కడినుండి పంపించడం జరిగింది. వారి సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది. కాగా ఆ పిల్లలు శంభాషిస్తూ మాకు ఆ ప్రిన్సిపాల్ వద్దని ఆయనను ఇక్కడి నుంచి తొలగించాలని గత కొన్ని రోజుల క్రితం లెటర్ నువ్వు కూడా ఇవ్వడం జరిగిందని పిల్లలు పోలీసుల ముందు తెలుపడం జరిగింది . కాగా ఇచ్చోడ ఎంఈఓ ఖింకు సింగ్ ను ఫోన్ చేసి సమాచారం అడగగా ఆయన స్పందించి దీనిపై శూన్యంగా పరిశీలించి పై అధికారులకు తెలియ జేస్తానని తెలపడం జరిగింది. కాగా దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- కార్యకర్తల కుటుంబాలను కాపాడుకుంటాం

కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన, పస్తం వీరన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదేశాల మేరకు, వీరన్న కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బుడిగే సతీష్ మాట్లాడుతూ... కార్యకర్తల కుటుంబాలకు ఆపదలో అండగా ఉండాలన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ఇచ్చిన పిలుపులో భాగంగా, ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందరికీ అందేలా చూస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి మాత్రమేగాకుండా, కార్యకర్తల కుటుంబాలకు నిరంతరం భరోసాగా ఉండాలన్నదే ఎమ్మెల్యే ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, బత్తుల రామన్న, భూపతి శ్రీను, జున్నూరి వెంకన్న, దొణికెల కుమారస్వామి, కారింగుల శ్రీను, నేరెడ్డి కర్ణాకర్, బాదావత్ శ్రీను, దారావత్ దేవేందర్, భిక్షం, గుర్రం ప్రభాకర్, దొణికెల శ్రీనివాస్, వీరన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు ప్రభుత్వం అండగా రుణాల పంపిణీ

**– మహిళల వ్యాపార విస్తరణకు పునాది SHG గ్రూపులకు భారీ రుణాల మంజూరు**

**సంగారెడ్డి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......**



మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు – వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, TGICC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన SHG గ్రూపులకు రూ: 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పండగ వాతావరణంలో విజయవంతమయ్యాయని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు ప్రభుత్వం అండగా రుణాల పంపిణీ. SHG గ్రూపుల మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గతంలో జిల్లాలో 150కి పైగా కొత్త ఎంటర్ప్రైజ్‌లు స్థాపించబడినట్లు తెలిపారు. సంగారెడ్డిలో పరిశ్రమలు, వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల్లో ఉన్న అవకాశాలను సమిష్టి తత్వంతో వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పై ప్రతి మహిళా సభ్యురాలికి అవగాహన అవసరమని, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకుంటే కుటుంబ ఆర్థిక స్థితిగతులు మాత్రమే కాకుండా సామాజిక ప్రగతి కూడా సాధ్యమవుతుందన్నారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా TGICC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు వ్యాపారరంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు , ఆత్మ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కోతులు కుక్కలతో బెంబేలెత్తుతున్న మండల ప్రజలు

**– బయటకు వెల్లాలంటే గుబులే...**

**– నియంత్రణ చేపట్టాలని మండల ప్రజల ఆవేదన**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 25**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు వివిధ పనుల నిమిత్తం బయటకు రావాలన్నా, పోవాలన్నా కుక్కలు, కోతులు దాడి చేస్తాయని బెదిరి పోతున్నారు. ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో వీధులలో తిరుగుతూ ప్రజలపైకి దూసుకొస్తున్నాయి దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు అటవీ ప్రాంతాలలో ఉండాల్సిన కోతులు నివాస ప్రాంతాల కు వచ్చి గృహాలను గుల్ల చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు కొద్ది రోజుల క్రితం మండల కేంద్రంలోనీ ప్రజలు స్వచ్ఛందంగా డబ్బులు పోగు చేసుకుని దాదాపు 500 పైగా కోతులు పట్టి కొంత కొతుల బెడద నుండి విముక్తి కలిగింది కానీ ప్రస్తుతం మళ్లి కోతుల గుంపులు వచ్చి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకొవచ్చు ఒక వైపు కోతుల బెడద అయితే మరో వైపు కుక్కల గుంపు తోడైంది.కుక్కలు కూడ పదుల సంఖ్యలో భౌ..భౌ.. అంటూ ప్రజలను పరుగులు పెట్టిస్తున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో కుక్కల దాడిలో గాయాలైన ఘటనలు అనేకం ఉన్నాయి రోడ్డు మీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి కోతులను,కుక్కలను పట్టుకొని అటవీ ప్రాంతాల్లో వదిలీ వేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలన

**– ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలన**

**– డబల్ బెడ్ రూమ్ ఇల్లు పరిశీలిస్తుండగా కూలిన ఫ్లోర్**

**వేములవాడ, నవంబర్,25, తెలంగాణ పత్రిక.**





వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని పనులు చేపడుతున్నరని మేము చాలా సార్లు చెప్పాం..మేము గతంలో ఎన్నో సార్లు అనేక ఆందోళనలు చేశాం.దానికి నిదర్శనం ఈ రోజు పరిశీలిస్తుండగా బేస్ కూలిపోయింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో అనేక నాణ్యత లేని కట్టడాలు కట్టారు..కమిషన్ ల కోసం నాసిరకంగా కట్టడాలు నిర్మించి అక్రమార్జనకు తెర లేపారు..వారు కట్టిన కాళేశ్వరం కూలి పోయింది,నేడు డబల్ బెడ్ రూమ్ బేస్ మెంట్ కూలిపోయింది..జిల్లా కలెక్టర్ తో కలసి నేడు కలసి పరిశీలినకు వెళ్ళినాం..నిలుచుంటే అది కూలి పోయింది..ప్రజా ప్రభుత్వంలో వాటిని తొలంగించి నూతన కట్టడాల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది..గత ప్రభుత్వం హయాంలో నాసిరకం కట్టడులు కట్టి అడ్డుగోలుగా సంపాదించారు. వాళ్ల పాలనలో కేవలం డబ్బు దోచుకోవడం కోసమే పనులు చేశారు కానీ ప్రజలపై ప్రేమతో ఏ మాత్రం కాదు..గతంలో మేం చేసిన ఆరోపణలు నేడు నిజం అయ్యాయి..మేమే కాదు స్వంత ఇంట్లో కేటీఆర్ చెల్లి కవిత కూడా అన్నది.తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదు,కేవలం కేటీఆర్ హరీష్ రావు కెసిఆర్ ఇల్లు మాత్రమే బంగారం అయ్యిందని. కవిత వెళ్లిన ప్రతి చోట అవే ఆరోపణలు చేస్తున్నారు..కవిత వేములవాడ లో కూలిపోయిన వాటిపై స్పందిస్తుందని అనుకుంటున్న..గత ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్ట్ లు ఇంకా ఎన్ని కూలుతాయో చూడాలి..గతంలో బిఆర్ఎస్ వారు కట్టిన బ్రిడ్జి కూడా కూలి పోయింది. ప్రజా ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నాం. రాజన్న ఆలయాన్ని 150కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం.

# “చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే’

**– గ్రామాలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి**

**సదాశివనగర్, నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):**



సదాశివనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద మంగళవారం రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో వంద శాతం రాయితీపై చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు ముఖ్య అతిథులుగా హాజరై చేపపిల్లలను చెరువులో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లో తెలంగాణ పెంపకందారుల ఆర్థికాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త పథకాలు అమలు చేస్తోంది.ఈ ఏడాది 100 శాతం సబ్సిడీతో లక్షలాది చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఒక్కో చెరువుకు 50 వేల నుంచి 75 వేల వరకు చేప పిల్లలు సరఫరా చేయడం ద్వారా మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది అని తెలిపారు.గత ప్రభుత్వం మత్స్యశాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు భరోసా కల్పిస్తూ, చేపపిల్లలతో పాటు నాణ్యమైన మేత,రుణాలు, బీమా సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. మండలంలోని మత్స్యకార కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాం అని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం ఎస్సి కాలనిలో అంబెడ్కర్ విగ్రహాని పూలమాలలు వేసి సీసీరోడ్డు డ్రైనేజీ పనులకు శంకు స్థాపన చేశారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగా రెడ్డి, సిడిసి చైర్మన్ ఇర్షాద్,ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు భాగయ్య, సహకార సంఘం అధ్యక్షులు గంగాధర్, సదాశివ రెడ్డి, ప్రభాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజేందర్, గణేష్, సాయిలు, రాజయ్య, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో అవార్డు రావడం పట్ల,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జాతీయ స్థాయిలో, జల్ సంచయ్-జన్ భాగీధారి, అవార్డును పొందడాన్ని హర్షిస్తూ భద్రాద్రి,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌లి ను,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి వచ్చిన,జిల్లా కలెక్టర్, ను కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న,ఎమ్మెల్యే కూనంనేని, సాంబశివ రావు, కొత్వాల, శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు,పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, వై వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పోతంగల్ విద్యుత్ సెక్షన్ ఏఈగా రాజేష్ బాధ్యతలు స్వీకరణ.



**పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 25.**

పోతంగల్ మండల కేంద్రానికి విద్యుత్ సెక్షన్ ఏఈగా యార్లగడ్డ రాజేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బోధన్‌లో విధులు నిర్వహించి ప్రమోషన్ పై పోతంగల్ సబ్ స్టేషన్ సెక్షన్ ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అందరికీ అందు బాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు. పోతంగల్ విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1104 డివిజనల్ సెక్రెటరీ శివప్రసాద్,సబ్ ఇంజనీర్ ఫక్రుద్దీన్, ఏఈ మారుతి, ఎల్ఐ సత్యనారాయణ, లైన్మెన్ గణేష్, ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, జ్ఞానేశ్వర్, మనోహర్, సాజిత్, రాజు, సిరాజ్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్-19 క్రికెట్ పోటీలు సత్తా చాటుతున్న పినపాక విద్యార్థిని వైష్ణవి రత్న



**పినపాక,, నవంబర్ 25(తెలంగాణ పత్రిక)**



సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న ఎస్.జి.ఎఫ్ అండర్-19 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ఖమ్మం జిల్లా జట్టు అద్భుత విజయ పరంపర కొనసాగిస్తోంది. మొదటి మ్యాచ్‌లో కరీంనగర్ పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించగా, రెండో మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ పై 20 పరుగుల తేడాతో గెలుపొందింది. మూడో మ్యాచ్‌లో వరంగల్‌పై 75పరుగుల తేడాతో విజృంభించింది. ఈ పోటీల్లో పినపాక మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని వైష్ణవి రత్న విశేష ప్రతిభ కనబరిచింది. కరీంనగర్‌పై 17 బంతుల్లో 32 పరుగులు, వరంగల్‌పై 40 బంతుల్లో 46 పరుగులు చేసి 2 వికెట్లు తీశారు. మహబూబ్‌నగర్‌పై కూడా 2 వికెట్లు సాధించి జట్టు విజయానికి కీలకంగా నిలిచారు.జట్టులో ఉమ్మడి ఖమ్మం ప్రతిభ మరోసారి రాష్ట్రస్థాయిలో మెరిసింది.

## వ్యవసాయ మోటర్ల బిల్లులు రైతులు సకాలంలో చెల్లించాలి: ఏఈ వేణుగోపాల్



పినపాక, నవంబర్ 25(తెలంగాణ పత్రిక)

రైతులు వ్యవసాయ మోటార్ల బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ రైతులను కోరారు. మంగళవారం మండల పరిధిలో ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల సబ్‌స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. వ్యవసాయ మోటార్ బిల్లుల కాపీలను రైతులకు అందజేస్తామని సకాలంలో బిల్లులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సంవత్సరానికి 360 రూపాయలు రైతులు చెల్లించవలసి వస్తుందని తెలిపారు.

## మద్యం నిబంధనలు అతిక్రమించొద్దు

**– తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మద్యం టెండర్ల తో నూతనంగా, మద్యం షాపులను డిసెంబర్ 01: 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగ ప్రారంభించనుంది. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకుల సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ” రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం టెండర్లకు ఇచ్చినటువంటి గెజిట్ ను మద్యం లైసెన్స్ దారులు పాటించాలని, ఉమ్మడి కొత్తగూడ మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు కావున ఎక్సేంజ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం టెండర్ల కీ ఇచ్చిన గెజిట్ పాటించని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ” జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగ రావు, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కల్తీ నరేష్, “తుడుం దెబ్బ”కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య లు పాల్గొన్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన





సదాశివనగర్, నవంబర్25(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం అమర్లబండ గ్రామ శివారులో పీఆర్‌ఆర్ నిధుల తో మంజూరైన హైలెవల్ బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారి ఇబ్బందులను తొలిగించడానికి హైలెవల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం అభివృద్ధి లక్ష్యంగా భాగంగా పలు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో కూడా తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలనే లక్ష్యంగా సీఎం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# 33/11 కేవీ నూతన ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన

**– పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి/పెద్దవంగర (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య





పెద్దవంగర మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న 33/11 కేవీ కొత్త ఉపకేంద్ర నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

**వోల్టేజ్ సమస్యలన్నీ గతం కానున్నాయి ౹ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పెద్దవంగర మండల ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారమని అన్నారు. కొత్త ఉపకేంద్రం ప్రారంభమయ్యే సరికి మండలంలోని ప్రతీ గ్రామాని కి నాణ్యమైన, అంతరాయంలేని విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు. రైతులు పంపులు నడపడానికి పడుతున్న ఇబ్బందులు తగ్గిపోతాయని, చిన్న పరిశ్రమలు, వ్యాపార వేత్తలు, సాధారణ గృహ వినియోగదారులకు స్పష్టమైన లాభం కలుగుతుంద న్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలే కాదు విద్యుత్ వంటి ప్రాథమిక వసతుల బలోపేతమే అసలు పురోగతి అని ఆమె స్పష్టం చేశారు.

**మండల అభివృద్ధికి కీలక మలుపు – ఝాన్సి రాజేందర్ రెడ్డి**

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దవంగర ప్రాంత ప్రజల పెరుగు తున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేస్తున్న ఈ ఉపకేంద్రం మండల అభివృద్ధిలో మైలు రాయిగా నిలుస్తుందని చెప్పారు. విద్యుత్ రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆధునీకరణ చర్యల వల్లే రాష్ట్రంలో సౌకర్యాల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. స్థానిక ప్రజలు, రైతు సంఘాల ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త ఉపకేంద్రంతో మండల అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# అనాజ్ పూర్ గ్రామంలో డ్వాక్ర మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఇందిరమ్మ చీరలు పంపిణీ

**– గ్రామంలోని ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరను అందచేస్తాం**

**– మహిళా సాధికారతకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**– ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటాం**

**– గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**

అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక):-



అనాజ్ పూర్ గ్రామంలో ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి ఇందిరమ్మ చీరలని అందజేశారు. ప్రతి ఒక్కరికి అందచేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సంబంధించి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని రాబోయే రోజుల్లో మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సూరిబాబు,కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పాలెం శ్రీనివాస్ గౌడ్,నాయకులు ఏర్పుల శివయ్య, ఏర్పుల అంజయ్య, కృష్ణ, మహేందర్, కట్ట గణేష్, సిలివేరు వెంకటేష్, హరీష్ తో పాటు గ్రామ మహిళా సంఘాల వి ఓ ఏ లు రాధిక,అందాలు,అరుణ వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా లేబర్ ఆఫీసులో అవినీతిని అరికట్టాలి.అధిక ఫీజు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాల పై చర్యలు తీసుకావాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.25



భవన నిర్మాణ కార్మికుల సంఘాల జిల్లా JAC ఆధ్వర్యంలో జిల్లా లేబర్ ఆఫీసులో బ్రోకర్లు ఏజెంట్లను పెట్టుకొని పనిచేస్తున ఆఫీసర్ల అవినీతిని అరికట్టాలి, మీ సేవ కేంద్రాల్లో అధిక ఫీజు వసూళ్లు చేస్తున్న వారినీ సెంటర్ సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వదని,CSC హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని,60 సంవత్సరాలు నిండిన కార్మికుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేశారు. JAC జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎడ్ల రమేష్, పిట్టల సమ్మయ్య, ఆకుల మల్లేశం మాట్లాడు తూ తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయడానికి 22 జులై 2025 నాడు GO 12 విడుదల చేసింది.GO విడుదల చేసిన రెండు రోజులకి 346 కోట్లు అక్రమంగా బదిలీ చేశారు.ఇది 1996 కేంద్ర చట్టం ప్రకారం విరుద్ధం మరియు దుర్మార్గం.కార్మికులకు అవసరం లేని CSC హెల్త్ టెస్టుల ద్వారా ప్రతి ఒక్కరికీ రూ. 3500 బిల్లు దుబారా చేసి రూ.464 కోట్లు ఖర్చు చేశారు. తక్షణమే టెస్టు రద్దు చేసి హెల్త్ కార్డులు ఇవ్వాలి. రాష్ట్రంలో 13 లక్షల మంది లేబర్ కార్డులు రెన్యువల్ చేయాలి. నిబంధనలకి విరుద్ధంగా అక్రమంగా దారి మళ్లిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అక్రమంగా భీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు బోర్డులో జమ చేయాలి. పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో AITUC జిల్లా అధ్యక్షులు కె.భూచన్న యాదవ్,CITU యూనియన్ నాయకులు జంబుకం వెంకన్న, రాగుల ఎల్లయ్య,ఇమ్మడి చక్రపాణి, BRTU యూనియన్ నాయకులు బొంకురు రాములు AITUCయూనియన్ నాయకులు గాందే కొమురయ్య, రేగుల మల్లయ్య, పిట్టల కొమురయ్య, జంగ కొమరయ్య గాదారి లక్ష్మణ్ వెన్న సధానందం గామినేని సత్యంపోన్న సంపత్ పుట్ట మహేష్ అడ్డి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**– తెలంగాణ ప్రభుత్వము మహిళల సంక్షేమనికి పెద్దపీట వేస్తుంది ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 25:(తెలంగాణ పత్రిక):-







మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 3689 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 4కోట్ల 13లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ డిఆర్డిఏ అధికారి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, మహిళలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ,పెట్రోల్ బంక్‌ల, రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, పాడి పరిశ్రమలు, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలే మహారాణులుగా భావిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నదన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడ మే లక్ష్యంగా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టడంతో మహిళల్లో ఒక నమ్మకం, ధైర్యం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో స్వయం సహాకారక సంఘాల మహిళలు, కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నాయకుడు నరసింహారెడ్డికి విప్లవ జోహార్లు

**- అర్పించిన సిపిఎం నాయకులు**

కామారెడ్డి, నవంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ వివిఎల్ నరసింహారెడ్డి గారు ప్రముఖ న్యాయ వాది నిన్న రాత్రి 10 గంటల 30 నిమిషాలకు గుండెపోటుతో మరణించడం జరిగిందనీ ఈరోజు ఉదయం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహారెడ్డి గారి పార్థివదేహానికి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆయన కామారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిరు పేదల కోసం కార్మిక వర్గం కోసం గత 40 సంవత్సరాలుగా నిరంతరం ప్రజల కోసమే పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది అదే విధంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహించి పోరాటాల ద్వారా ఏదైనా సాధించు కోవచ్చని నమ్మిన సిద్ధాంతాలను కట్టుబడి చివరి శ్వాస వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం కామారెడ్డి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి నష్టమని అన్నారు ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాల్లో ఆయనతో కలిసి పని చేయడం జరిగిందని ప్రజాసామికవాది పేదల పక్ష పాతి అయినా కామ్రేడ్ నరసింహారెడ్డి గారికి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్, వెంకట్ గౌడ్ ,మోతిరామ్ నాయక్ , కొత్త నరసింహులు, మోహన్ , దశరథ్ సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 25)



ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి లోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ. 3.40కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరోంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదేని ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పటి వరకు సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం పూర్తిగా తీరిందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు, సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203 పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడా కృషి చేస్తున్నా మన్నారు. గతంలో నెలకు 50 నుండి 100 వరకు మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు.అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

# ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ

బోయినపల్లి, నవంబర్ 25, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను నీలోజిపల్లి విలేజి ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మహిళ సంఘ భవనము పంపిణీ చేశారు. మహిళా సంఘం మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం లక్ష్యం ఒక్కటే నాడు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పనులు నిర్వహించినటువంటి ఇందిరాగాంధీ ఒక భారతదేశ ఉక్కు మహిళగా సాక్షాత్తు పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు ఆనాడు స్వర్గీయ వాజిపెయి ద్వారా దుర్గామాతగా పేరు గడిచినటువంటి ఇందిరా గాంధీ ఏ విధంగా మైనటువంటి ధైర్యసహాల సాహసాలతోటి అదేవిధంగా ధైర్యవనితగా ఏదైతే పేరు గదివారో దేశంలోని రాష్ట్రం నుండి ప్రతి మహిళ ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకొని వారు కూడా వారు స్వయం సహాయక సంఘాలు గాని ఏదైనా వృత్తిని కూడా వారు ధైర్యవంతంగా ముందుకు వెళ్లాలని తెలిపారు మా ప్రభుత్వం ప్రతి ఒక్క హామీని తూచా తప్పకుండా అమలు చేస్తుంది. ఇంతకు ముందు చెప్పినట్టుగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యంగా మహిళా సోదరీమణులందరికీ కూడా ఉచిత బస్ ప్రయాణం అయితేనేమి అదే విధంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా అయితే మీ ప్రతి ఒక్క పేదవాడు సన్నబియ్యం తినాలని ఆలోచన కొద్ది సన్నబియ్యం కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా వడ్డీ లేని రుణాలు అందించడం జరిగింది గతంలో వాళ్లకు చెల్లించవలసిన వడ్డీలు కూడా ఇవ్వడం జరిగింది.మహిళా సంఘాల వారిని కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర మహిళలు అందరు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మహిళ సమైక్య సంఘం అధ్యక్షులు ,విలేజి ఆర్గనైజేషన్ ,చాలా చక్కగా పనిచేస్తూ ప్రతి మహిళలకు చీరలు అందించే విధంగా ముందుకు వెళు తున్నందుకు మా పార్టీ తరపున ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మహిళ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ బారినపడి నగదును కోల్పోయిన బాధితుడికి 3,21,000/- రూపాయల రిఫండ్

**- అందజేసిన, కొత్తగూడెం డిఎస్పి, అబ్దుల్ రెహమాన్**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలానికి చెందిన జ్యోతిబసు అనే సైబర్ క్రైమ్ బాధితుడికి సైబర్ నేరంలో అతడు పోగొట్టుకున్న మొత్తం నగదు 3,21,000/- రూపాయల నగదును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు మరియు జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో తిరిగి అతని ఖాతాలో జమ చేయించడం జరిగింది. జ్యోతిబసు అనే ఆటో డ్రైవర్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి గత నెలలో చుంచుపల్లి లోని ఒక పెట్రోల్ బంకు వద్ద పరిచయమై అతని వద్ద నుండి 3,21,000/- రూపాయలను ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా మోసం చేయడం జరిగింది. డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సంప్రదించి ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల అకౌంట్లోని బాధితుని డబ్బును ఫ్రీజ్ చేయించడం జరిగింది.అనంతరం జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో కోర్టు ఉత్తర్వుల ద్వారా బాధితుడికి తన సొమ్మును తిరిగి అతని అకౌంట్లో జమ చేయించారు. గత కొంతకాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైబర్ నేరస్తులు మీసేవ కేంద్రాలు,మినీ ఏటిఎం సెంటర్లు,పెట్రోల్ బంకులు, వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.సైబర్ నేరగాళ్లు వ్యాపారస్తుల వద్దకు వచ్చి తమకు నగదు అవసరం ఉందని,తమ బంధువులు ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపిస్తారని, ఎంతోకొంత కమీషన్ ఆశ చూపించి వారిని నమ్మించి,ఆన్లైన్లో మరొక సైబర్ నేరస్తుడి ద్వారా డబ్బులు వేయించి,వీరి వద్దనుండి కమీషన్ మినహాయించి నగదును తీసుకొని వెళ్ళిపోతారు. అనంతరం డబ్బులు ఆన్లైన్లో పంపిన వ్యక్తి చేత సైబర్ క్రైమ్ జరిగినట్లుగా ఫిర్యాదు చేస్తారు.దీనివల్ల కమిషన్ తీసుకొని డబ్బులు ఇచ్చిన వారి అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది. అతని అకౌంట్‌కి వచ్చిన డబ్బుకు సమానమైన డబ్బు హోల్డ్ అయ్యి,నిందితులకి వెళ్ళిపోతుంది.అంతేకాకుండా వారి మీద సైబర్ క్రైమ్ రిపోర్ట్ అవుతుంది.కాబట్టి అందరూ ఇటువంటి సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా కొత్త వ్యక్తులు మీ వద్దకు వచ్చి,ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేస్తాము,మాకు నగదు ఇవ్వండి అని సంప్రదిస్తే వాళ్లు కచ్చితంగా సైబర్ నేరస్తులే అయి ఉంటారని గ్రహించాలి.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి రహస్యంగా సమాచారం అందించి సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా చూడాలని కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ తెలిపారు. డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,పార్ట్ టైం జాబ్ వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: డిఎస్పి



అబ్దుల్ రెహమాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొంతకాలంగా నమోదవుతున్న డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. సిబిఐ , ఈడి ,ఐబీ , ఆర్ ఏ డబ్ల్యు, వంటి ప్రముఖ ఏజెన్సీల పేరుతో నకిలీ అధికారులు ఆడియో,వీడియో కాల్స్ ద్వారా వారి పేరు మీద లేదా వారి కుటుంబ సభ్యుల పేరు మీద కేసు నమోదయిందని, విచారణ జరుగు తుందని, వారి వివరాలు, బ్యాంక్ అకౌంట్లు,ఫిక్స్డ్ డిపాజిట్ వివరాలు అన్నీ తెలియజేయాలని బెదిరిస్తే ఎవరూ నమ్మవద్దని సూచించారు.స్థానిక పోలీసుల ముందస్తు సమాచారంతో మాత్రమే ఎటువంటి విచారణయినా జరుగుతుందని ప్రజలందరూ గ్రహించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.డబ్బును సులభంగా, వేగంగా సంపాదించాలనే అత్యాశతో లేదా ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల వలలో పడి వారు చెప్పిన విధంగా నకిలీ కంపెనీలలో ఇన్వెస్ట్మెంట్ చేస్తూ చదువుకున్నవారే పెద్ద మొత్తంలో నగదును నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని ,సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులు,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు,మెసేజ్ లకు స్పందించవద్దని,సైబర్ నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో గాని,జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో గానీ లేదంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,25 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలంలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో కుమ్మరి రుక్కమ్మకు చెందిన పెంకుటిల్లు తెల్లవారు జామున విద్యుత్ షాక్ కారణంగా ఇల్లు దగ్ధమైందని ఈ ప్రమాదంలో టీవీ, సోఫా, మంచం ,నిత్యవసర వస్తువులు కాలి బూడిదయ్యాయి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ పంచనామా నిర్వహించిన అనంతరం 60 వేల మేరకు ఆస్తి నష్టం జరిగినట్లుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ వెల్లడించారు

## విద్యార్థులకు టీ షర్ట్స్, టై, బెల్టుల వితరణ

**- ధరావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 25. (తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరుమండల కేంద్రం పరిధిలోని లక్ష్మీపురం పాఠశాలలో, తాళ్లపాటి తండ గ్రామానికి చెందిన ధరావత్ శ్రీనివాస్ సేవ హృదయంతో, పాఠశాల విద్యార్థులకు టీ షీర్టు , టై అదేవిధంగా బెల్టులు పంపిణీ చేశారు. వారికి ప్రధానోపాధ్యాయులు షాహిన్ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ పెద్దలు కూడా మంచి మనుసుతో ముందుకు వచ్చి పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని ప్రధానోపాధ్యాయులు యండి. షాహిన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిఖిల్ , ఉమ మహేశ్వరి, యశ్వంత్, సిఆర్పి నరేష్, గ్రామ పెద్దలు నవీన్, రమేష్ , జగపతి, అనిల్ లక్ష్మణ్ లు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి పెద్దపీట

**- పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం**



పినపాక, నవంబర్ 25, తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న ను ఎన్నుకోవడం పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి పార్టీలో పెద్దపీట వేస్తారన్నారు. మహిళను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, తోలం అర్జున్ మొదలైన వారు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహాసభలకు సహకరించిన కార్మిక వ్యాపార మీడియా. పట్టణ ప్రజలకు విప్లవ జేజేలు

**- మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు**

పినపాక,, నవంబర్ 25(తెలంగాణ పత్రిక)




సిఐటియు జిల్లా మహాసభలు మణుగూరు పట్టణంలో 23.25 తేదీల్లో అంగరంగ వైభవంగా జరిగాయని ఈ మహా సభలకు మన ఊరిలో ఉన్నటువంటి కార్మికులు. వ్యాపార వర్గాలు. మీడియా మణుగూరు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించి సి ఐ టి యు కు అండదండలు అందించారని శ్రామిక భవన్లో జరిగినటువంటి. సి ఐ టీ యు ముఖ్య సమావేశం కామ్రేడ్ కొడిశాల రాములు అధ్యక్షతన సిఐటియు నాలుగో మహాసభ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో కార్మికులు కార్మిక సమస్యల పై పోరాటాలు రూపకల్పన చేశామని చేశామని మహాసభల నిర్వహణకు ప్రతినిధులకు మణుగూరు పట్టణం ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు. జిల్లా కమిటీ సభ్యురాలు బండారి సారిక. నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక తెలుగు దిన పత్రిక



## వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



జన్నారం మండల ప్రతినిధి నవంబర్25(తెలంగాణ పత్రిక)

వడ్డీ లేని రుణాలను డ్వాక్రా సంఘం మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో నడవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం జన్నారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో డ్వాక్రా సంఘం మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాల చెక్కును అధికారులు, నాయకులతో కలిసి ఆయన అందజేశారు. మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తనుగుల చెక్ డ్యామ్ ఘటన పై హరీష్ రావు ఆగ్రహం

- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- చెక్ డాం పక్క బాంబులతో కూల్చివేయడం జరిగింది.
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియాకు హద్దు అదుపు లేకుండా పోతుంది."హరీష్ రావు".



హుజురాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)

మంగళవారం రోజు జమ్మికుంట మండలం, తనుగులలోని మానేరు నదిపై కుల్చివేతకు గురైన చెక్ డ్యామ్‌ను మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చెక్ డ్యామ్ వద్దకు వెళ్లి, దెబ్బతిన్న నిర్మాణ భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు, రైతులు, స్థానిక నాయకులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు.చెక్ డ్యామ్ కోల్చిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అని హరీష్ రావు ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల నిర్వహణను పట్టించు కోవడం లేదని విమర్శించారు.ఇది కేవలం సాధారణ నీటి ప్రవాహం వల్ల జరిగిందా, నాణ్యత లోపం వల్ల జరిగిందా,లేక గుర్తు తెలియని వ్యక్తుల కుట్ర జరిగిందా అనే దానిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ప్రతి మహిళలకు చక్కటి అందమైన ఇందిరమ్మ చీరలు



తెలంగాణ పత్రిక నవంబర్ 25

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో చంద్రాయన్ పల్లి గ్రామంలో మహిళ సంఘాల ద్వారా మహిళ అధ్యక్షురాలు మరియు కాంగ్రెస్ నాయకుల చేతులతో మహిళలకు ఇందిరమ్మ చీరలకు పంపిణీ చేయడం జరిగింది. మునపటిలా బతుకమ్మ చీరల లాగా కాకుండా నాణ్యత మైన చక్కగా ని అందంతో కూడిన చీరలను ఇందిరమ్మ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అమ్మాయిలకు ఎంతో మేలు జరిగింది 25 రేషన్ కార్డుల పంపిణీ వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు సన్నబియ్యం లాంటి ఎన్నో అద్భుతమైన పథకాలతో ప్రజల ముందుకు ప్రజలతో కలిసి నడుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థిని గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అప్పిసు లక్ష్మమ్మ, సంతోష, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొట్ర సురేష్ యువ నాయకులు శంకర్ చిలికేశ్వరం, పీట్ల జంగయ్య, సహదేవ్, జమ్మల బాలచంద్రి, జమ్మల శంకర్, బాలస్వామి,శంకర్, నిరంజన్, గణేష్, కృష్ణయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత తోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ

- మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు
ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ

సంగారెడ్డి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి







జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయని మంత్రి అన్నారు. పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోందిఅని మంత్రి దామోదర్ విమర్శించారు. అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు–పెట్రోల్‌పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయా కరించిన ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్,మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు. మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచం లో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు. మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూముల పై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు,అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పిడి డిఆర్డిఓ జ్యోతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పెరిష , వివిధ మండలాల మహిళా సమక్ష అధ్యక్షులు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల ఐక్యతతోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నది

- రాజ్యసభ సభ్యులు మొకారియా రాంబాయి

కామారెడ్డి, నవంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




భారతీయుల ఐక్యతతోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నది అనిరాజ్యసభ సభ్యులు మొకారియా రాంబాయి అన్నారు మతాలు, రాష్ట్రాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా భారతీయులందరం ఒకే కుటుంబం అనే భావించే ఐకమత్యంతోనే భారతదేశ అభివృద్ధి మరియు భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని గుజరాత్ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు మొకారియా రామ్ భాయ్ వ్యాఖ్యానించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్ కార్యక్రమాల్లో భాగంగా కామారెడ్డి నగరంలో నిర్వహించిన ఐక్యత పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విభిన్న రాజ్యాలుగా విడిపోయి ఉన్న భారతదేశాన్ని ఒక్కటిగా చేసి భారతదేశానికి ఒక మహోన్నతమైన రూపాన్ని ఇచ్చిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంతం నిజాం యొక్క అరాచకాలలో నలిగిపోతున్న సమయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆనాటి హోం మంత్రిగా ఆపరేషన్ పోలో నిర్వహించి మన ప్రాంతానికి స్వాతంత్రాన్ని ప్రసాదించాలని అంతే కాకుండా భారత దేశంలో తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసి శాశ్వతమైన స్వతంత్రాన్ని కల్పించాడని గుర్తు చేశారు. భారతదేశం ఎన్నో క్లిష్టమైన పరిస్థితుల ను ఎదుర్కొని ఈరోజు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించడంలో ఆనాటి మహనీయుల పాత్ర ప్రశంసనీయమైనదని అదే ఆదర్శాన్ని నేటి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని కొనియాడారు. వసుదైక కుటుంబం అనే భావనతో భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరూ బాగుండాలని కోరుకుంటారని ఇలాంటి గొప్ప మనస్తత్వం కేవలం భారతీయులలో తప్ప ఇంకెక్కడా కనిపించదని అందుకే భారతీయులుగా పుట్టిన మనమందరం గర్వించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమం యొక్క స్వాగతం ఉపన్యాసం చేసిన జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత అని ఆ యొక్క మూలాలను మనం ఎన్నటికీ మర్చిపోకుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క స్ఫూర్తితో ఎప్పటికీ ఐకమత్యాన్ని ప్రదర్శించాలని, భాషలు ప్రాంతాలు ఎక్కువ తక్కువ బేధాలు వంటివి లేకుండా భారతీయులందరం ఒకటే అనే భావనను మనందరిలో నిర్మించడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ ఐక్యత పాదయాత్రలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో మరియు సాధించిన స్వాతంత్రాన్ని నిలుపుకునే క్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పాత్ర అనిర్వచనీయమైనదని పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం 9 గంటలకు కామారెడ్డి నగరంలోని జీవదాన్ హాస్పిటల్ వద్ద గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభమైన ఈ ఐక్యత పాదయాత్ర నిజాంసాగర్ చౌరస్తా, న్యూ బస్టాండ్, శ్రీ సరస్వతీ శిశు మందిర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిదుగా ఇందిరాగాంధీ స్టేడియం వద్దకు చేరుకుంది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులు మరియు నగర ప్రజల చేత ఐక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు చేత గుని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ నినాదాలు చేస్తూ జరిగిన మార్చి ఎంతో ఉత్సాహాన్ని దేశభక్తిని కలిగించింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు గారు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి .జనార్దన్, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్ గారు, కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓరాజారామ్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ. జైపాల్ రెడ్డి గారు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఫిజికల్ డైరెక్టర్ ఇతర జిల్లా అధికారులు, రాజకీయ ప్రముఖులు ,పెద్ద సంఖ్యలో యువతీ ,యువకులు, కళాశాల/పాటశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం సారే

- ఇల్లందకుంట మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం
- ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్.

హుజురాబాద్ నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)



ఇల్లందకుంట మండలంలోని ఇల్లందకుంట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ కార్యక్రమంలో పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ సకాలంలో జరుగుతుందని చెప్పారు. మహిళలకు అవసరమైన వడ్డీ లేని రుణాలు, ఇంధిరా మహిళా శక్తి పథకం ద్వారా లభించే పెట్రోల్ బంకులు, విద్యా సహాయం, ఆరోగ్య బీమా, మహిళా శక్తి కాంటీన్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణ సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యతలేనివని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఉపయోగకరంగా, ప్రతి మహిళ సగౌరవంగా ధరించగల నాణ్యతతో ఉన్నాయని తెలిపారు. “మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రామాణిక ధ్యేయం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలని” మహిళలకు పిలుపునిచ్చారు.